పలు వివాహా వేడుకల్లో అభిమన్యు రెడ్డి

నవతెలంగాణ- రాజాపూర్



రాఘవపూర్ గ్రామపంచాయతీలోని హన్మండ్ల తండాలో డేగవత్ పాండు కూతురు స్రవంతి వివాహా వేడుకలో పాల్గొన్నారు.కొర్రతండా గ్రామ పంచాయతీ బద్లీ తండాలో సభవట్ శంకర్ నాయక్ కూతురు సుమిత్ర వివాహా వేడుకలో పాల్గొన్నారు. బాలానగర్ మండల్ వాయిల్ కుంట తండాలో కట్రావత్ లాలూ నాయక్ కూతురు సురేఖ వివాహా వేడుకలో పాల్గొని నూతన వధువరులను యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హన్యా నాయక్, శ్రీనివాస్, రిపోర్టర్ చందర్, లింగ్యా నాయక్, జనార్ధన్ ఈశ్వర్ సురేష్ నరసింహ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఆడకూతురు వివాహానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- రాజాపూర్



రాజపూర్ మండలంలోని కొర్ర తండా గ్రామపంచాయతీలో గల బదిలీ తండాలో సభావాట్ శంకర్ నాయక్ కూతురు సభావట్ సుమిత్ర వివాహానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని యువసేన నాయకుల ద్వారా బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హన్య నాయక్, రిపోర్టర్ చందర్, లింగ్యా నాయక్, జెమ్లు నాయక్, తేజ్యా నాయక్, రవి నాయక్,దేవుజా నాయక్, శంకర్ నాయక్, ప్రసాద్, సంతోష్, సురేష్, రెడ్యా, ఆంజనేయులు ఈశ్వర్, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో బాలికలదే హవా

ఇంటర్ మొదటి రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాలలో బాలికల హవా కొనసాగింది. గత ఏడాదితో పోల్చితే ఉత్తీర్ణత శాతం తగ్గినప్పటికీ బాలురతో పోల్చితే బాలికలే అత్యధికంగా ఉత్తీర్ణత అయ్యారు. ముఖ్యంగా గతంలో విజయాలను కొన సమీక్షించి విద్యార్థులను ఉత్తీర్ణత సాధించేలా తీర్చిదిద్దడంలో అటు ప్రభుత్వం ఇటు ప్రధాన ఆచార్యులు ఆచార్యులు విఫలమైనట్లుగా తెలుస్తోంది. ఉత్తీర్ణత శాతం తగ్గినప్పటికీ విద్యార్థులు మానసికంగా కృంగిపోకుండా వారిని చైతన్యవంతం చేయాలని వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇవ్వాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి .రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యార్థుల పట్ల అనుసరించిన విధానం ఉత్తీర్ణత శాతాన్ని పెంచడం లోను అధికారులు ఆచార్యులు తీవ్రంగా విఫలం అయ్యారని చెప్పవచ్చు.

- ఉత్తీర్ణతలో వెనుకబడిన బాలురు
- మొదటి రెండవ సంవత్సరంలోనూ తగ్గిన ఉత్తీర్ణత
- అధికారులు నేర్వని గుణపాఠం
- పై చదువుల పై తీవ్ర ప్రభావం
- నిరాశలో తల్లి దండ్రులు విద్యార్థి లోకం
- విద్యార్థులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలి : -మహబూబ్‌నగర్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్



మహబూబ్ నగర్‌లో..

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బాలుర కంటే బాలికలే అత్యధికంగా పాసయ్యారు.మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 4236 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో బాలురు 1744 మంది విద్యార్థులు పాసై 41.17 శాతం శాతాన్ని సాధించారు. ఇక బాలికలు 4725 మంది బాలికలు పరీక్ష రాయగా 3089 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు 65.38 శాతం పాస్ అయినట్లు తెలుస్తోంది. ఇక్కడ మొత్తం 8962 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 4834 మంది పాసై 53.94 శాతం ఉత్తీర్ణత సాధించారు.

జోగులాంబగద్వాల :జిల్లాలో 1491 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో బాలురు 575 మంది పుట్టినరోజు సాధించారు.38.56 శాతం పాస్ అయినట్లు తెలుస్తోంది.ఇక బాలికలు 1766 మంది పరీక్షలు రాయగా, 1167మంది పరీక్ష రాసి 66.08 శాతం సాధించారు. 3257 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 17 42 మంది విద్యార్థులు పాసై 53 పాయింట్స్ 53.94 శాతం ఉత్తీర్ణత సాధించారు.

వనపర్తి : జిల్లాలో 2694 మంది బాలురు పరీక్షలు రాయగా 1154 మంది బాలురు ఉత్తీర్ణత సాధించారు. 42.81 శాతం మంది విద్యార్థులు పాసైనట్లు తెలుస్తోంది. 3029 మంది బాలికలు పరీక్షలు రాయగా 1912 మంది బాలికలు పాసయ్యారు. 63.12శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు తెలుస్తోంది. జిల్లాలో మొత్తం 5458 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 2881 మంది విద్యార్థులు ఉత్తీర్ణత శాతం ఉత్తీర్ణత అయ్యారు.

నాగర్‌కర్నూల్ : జిల్లాలో 2166 మంది విద్యార్థులు పరీక్ష రాయగా బాలురు 660 మంది 30.47 శాతం పాసయ్యారు. బాలికలు 3197 మంది పరీక్షలు రాయగా 1784 మంది పాసై 55.8 శాతం పాసయ్యారు .6363 మంది విద్యార్థులు పరిసరాయగా 2554 మంది పాసై 45.57 శాతం ఉత్తీర్ణత సాధించారు.

నారాయణపేట : జిల్లాలో 1634 మంది పరీక్షలు రాయ గా బాలురు 482 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 2148 మంది పరీక్షలు రాయగా 1193 మంది బాలికలు పాసయ్యారు.55.59శాతం పాసయ్యారు. జిల్లాలో మొత్తం 3781 మంది విద్యార్థులు పరిసరాగా 1675 మంది పాసయ్యారు. 44. 3శాతం ఉత్తీర్ణత సాధించారు.

రెండో సంవత్సరం : ఇంటర్ రెండవ సంవత్సరంలో ఫలితాలు ఈ కింది విధంగా బాలురు పరీక్ష రాయగా 1354 మంది పాసయ్యారు. 56 ఫైట్ 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 2512 మంది పరీక్ష రాయగా 181 మంది ఉత్తీర్ణత సాధించి 72 శాతాన్ని సొంతం చేసు కున్నారు. జిల్లాలో మొత్తం 4888మంది పరీక్ష రాయగా 3165 మంది పాసయ్యారు. ఉత్తీర్ణత శాతం 64.75 పాసయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 3513 మంది బాలురు పరీక్షలు రాయగా 1871 మంది ఉత్తీర్ణులై 53.26 శాతాన్ని చేరుకున్నారు. బాలికలు 4396 మంది పరీక్ష రాయగా 327 మంది ఉత్తీర్ణత సాధించి 72.85 శాతాన్ని చేరుకున్నారు. 79 మంది మొత్తం పరీక్షలు రాయిగా 5078 మంది పాసై 64.21 శాతాన్ని చేరుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 137 మంది పరీక్ష రాయగా 711 మంది విద్యార్థులు పాసయ్యారు 51.86 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 1577 మంది పరీక్షలు రాయగా 2141 మంది ఉత్తీర్ణత సాధించి 72.35 శాతానికి చేరుకున్నారు. జిల్లాలో మొత్తం 2948 మంత్రి విద్యార్థులు పరీక్ష రాయగా 1852 బంతి పాసై 62.82 శాతానికి చేరుకున్నారు. నాగర్ కర్నూల్ లో 1897 బాలుర విద్యార్థులకు గాను 858 ఉత్తీర్ణత సాధించి 45.24 శాతాన్ని చేరుకున్నారు. బాలికలు 3033 మందికి గాను 2060 మంది పాసై 67.67 శాతాన్ని చేరుకున్నారు. జిల్లాలో మొత్తం 4, 941 మంది విద్యార్థులకు గాను 2918 మంది పాసై 59.06 శాతం చేరుకున్నారు. నారాయణపేట జిల్లాలో 1435 గాను 573 మంది బాలుర విద్యారులు బాలికలు 1951 మందుకిగాను 1249 మంది పాసై 64.02 శాతానికి చేరుకున్నారు. జిల్లాలో మొత్తం 3386 మంది విద్యార్థులకు గాను 1822 మంది బాలికలు పాసయ్యారు 55.61 శాతం ఉత్తీర్ణత సాధించారు.

బాలికలు ఉత్తీర్ణతలో ముందంజ

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొదటి, రెండవ విద్యా సంవత్సరం ఫలితాలను పరిశీలిస్తే బాలికలదే హావాగా కనిపిస్తుంది. ఐదు జిల్లాల పరీక్ష ఫలితాల తరలి ఇదే తెలియజేస్తుంది. మొత్తం శాతాన్ని పరిశీలిస్తే సైతం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వెనుకంజ లో ఉంది. వనపర్తి లో ఇంటర్ రెండవ సంవత్సరంలో 64.75 శాతం ఉత్తీర్ణత కాగా మహబూబ్‌నగర్లో 64 .21 శాతం, జోగులాంబ గద్వాల జిల్లాలో 62.82 శాతం నాగర్ కర్నూల్ లో 59. 6 శాతం, నారాయణపేటలో 53.61 శాతం విద్యార్థులు పాసయ్యారు. రాష్ట్రంలో వనపర్తి 20వ స్థానంలో నిలువగా మహబూబ్‌నగర్ 22వ స్థానం జోగులాంబ గద్వాల జిల్లా 23వ స్థానం నాగర్ కర్నూల్ జిల్లా 32వ స్థానం అత్యంత వెనుకంజ నారాయణపేట జిల్లా కు స్థానం దక్కింది.

ఇంటర్ ఫలితాలలో ఆశ నిరాశ

- 6,939 మంది ఫెయిల్,
- 22వ స్థానంలో నిలిచిన పాలమూరు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కొంతమందిలో సంతోషం నింపితే,కొంతమందిలో నిరాశాం నింపింది. ప్రతి విద్యార్థి 9 నెలలు నాలుగు గోడల మధ్య చదివి వార్షిక పరీక్ష రాస్తే వచ్చిన ఫలితాలు పై విద్యావేత్తలు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులు 23 24 ఏడాదిలో మొదటి ద్వితీయ సంవత్సరం కలిపి 16,871 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలు రాశారు. రెండవ ఏడాదిలో గత సంవత్స రం కన్నా కంటే పెరిగిన ఉత్తీర్ణతా శాతం ఎక్కువమంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. రెండవ సంవత్సరంలో 7909 విద్యార్థులు పరీక్షలు రాయగా 2008 31 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు అధికారులు వెల్లడించారు. ఒకేషనల్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం లో ఫలితాల్లో 4 వ స్థానంలో మహబూబ్ నగర్ జిల్లా నిలిచింది. మొదటి సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులలో 4128 మంది విద్యార్థులు ఫెయిల్ అయి 53.94శాతం ఉత్తీర్ణత అయినారు. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు రీ-కౌంటింగ్,రీ-వెరిఫికేషన్ కు దరఖాస్తు తేదీల 25.4. 2024 నుంచి 2.5.2024 ఇంటర్ బోర్డు అవకాశం కల్పించింది. ఫెయిలైన వారు, ఇంప్రూమెంట్ కొరకు అడ్వాన్స్ సప్లమెంటరీ ఫీజు చెల్లించు తేదీ: 25.4.2024 నుంచి 2.5.2024 చెల్లించుకునే అవకాశం కల్పించారు. సప్లమెంటరీ పరీక్ష తేదీలు 24.5.2024 నుంచి నిర్వహి స్తారు. ఆన్ లైన్ మార్కుల్లో తేడాలుంటే ప్రిన్సిపాళ్ల ద్వారా ఇంటర్ బోర్డుకు 10 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫెయిలైన విద్యార్థులు మానసిక స్థైర్యం కోసం 14416 టెలీ మానస్ సౌకర్యం పొందగలరని తెలిపారు. విద్యార్థులు తమ సందేహాలను హెల్ప్‌డెస్క్ 040-24655027 ద్వారా మరింత సమాచారం పొందాలని తెలిపారు.

ఉత్తీర్ణత సాధించడంలో అధ్యాపకులు కీలక పాత్ర

మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ సంవత్సరం ఇంటర్ శాతం తగ్గింది. ఇందులో బాలికలు పై చేయి సాధించడం శుభ పరిణామం. ముఖ్యంగా ఉత్తీర్ణత సాధించడంలో అధ్యాపకులు కీలక పాత్ర పోషించాలి. పరీక్షల ముందు హడావుడి చేయడం కంటే విద్యా సంవత్సరం ప్రారంభం నుండి వారికి కావలసిన మౌలిక వసతులు బోధనా సిబ్బంది తదితర ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకుంటే ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశాలున్నాయి.

భరత్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహబూబ్‌నగర్



పార్లమెంటు కేంద్ర కార్యాలయం ప్రారంభం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పార్లమెంటు కేంద్ర కార్యాలయాన్ని బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇకనుండి పార్టీ అన్ని విభా గాల సంఘాలు అనుబంధాల వారు సమావేశం నిర్వహించుకునేందుకు సమస్యలను చర్చించుకునేందుకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి కార్యకర్త ఒక పార్టీ సైనికుడై దేశ విద్వాసానికి మంచితనానికి జరుగుతున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, బిసి కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వసంత, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, ఎపి మిథున్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్,రాములు,మహబూబ్‌నగర్ మండల అధ్యక్షులు మల్లు నర్సింహ్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, నవనీత , ఆజ్మత్ అలి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్, మెప్మా సిబ్బంది చే స్వీప్ ర్యాలీ

- కళాజాత బృందం చే ఆకట్టుకున్న గీతాలు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

బుధవారం మహబూబ్ నగర్ పట్టణంలో మున్సిపల్, మెప్మా సిబ్బంది చే "స్వీప్ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు స్థానిక మున్సిపల్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు మెప్మా మహిళలు బస్టాండ్ చౌరస్తా నుండి ర్యాలీ లో పాల్గొని ఎన్నికల్లో అందరూ తప్పనిసరిగా ఓటేయాల్సిందిగా పలు నినాదాలిచ్చారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ ఓటరు చైతన్యం కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు చేపడుతోందని,వయోధికులు పోలింగ్ విధానాలను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. 85 సం. దాటిన వయోధికులకు వారి ఇంటివద్దే ఓటు వేసుకు నేలా "హెూం ఓటింగ్" సౌకర్యం కలదని అన్నారు. ఒక్క ఓటు కూడా వ్యర్థం కాకుండా అందరో ఓటింగ్ లో పాల్గొనాలని అన్నారు. 18 సం. దాటిన ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి కృషి చేయాలని అన్నారు. వికలాంగులు, సీనియర్ సిటిజన్ల కొరకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి స్వీప్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో పలు నినాదాలిచ్చారు. ఎన్నికల పర్వం..దేశానికి గర్వం , ఓటు హక్కు...ప్రజల హక్కు,నిర్భయంగా ఓటేద్దాం.. .ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం,. ఓటేసే బాధ్యత....మనందరి బాధ్యత ఓటరు చైతన్యం.. ప్రజాస్వామ్య ప్రభంజనం వంటి నినాదాలతో ప్రజలకు అవ గాహన కల్పించారు. కళాజాత బృంద వారు పలు ఆకర్షణీ యమైన పాటలతో ఆకట్టుకున్నారు."ఎన్నికల పర్వం, దేశానికి గర్వం" అనే నినాదంతో ఓటర్లందరూ ఓటింగ్ లో పాల్గొనేలా తమ బంధువులు, సమీప ఓటర్లను చైతన్యం చేయాలని పాటలతో, గీతాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సునీల్, మెప్మా ఇంచార్జ్ శివ, మాసూం బాబా, సాధిక్ మరియు 40 మందికి పైగా సీనియర్ సిటిజన్ ఓటర్లు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ సంక్షేమ సంఘం క్యాలెండర్లను ఆవిష్కరణ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ సంక్షేమ సంఘం క్యాలెండర్లను బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పులిజాల రవికిరణ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థుల కోసం నోటు బుక్కులను అందజేశారు. రవికిరణ్ ను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. అనంతరం రవికిరణ్ బర్త్ డే కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎంపీ ప్రవీణ్ కుమార్, పసుల రాజు, మహమూద్, చందుయాదవ్, నరసింహ,శెట్టి రాఘవేందర్,భాస్కర్,రవికాంత్,శేఖర్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళా మృతి

నవ తెలంగాణ -మహమ్మదాబాద్

చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన మహమ్మదాబాద్ మండల పరిధిలో జూలపల్లి గ్రామంలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జూలపల్లి గ్రామానికి చెందిన జుంటుపల్లి రవికి గత నాలుగు సంవత్సరాల క్రితం వికారాబాద్ జిల్లా బిచ్చల్ గ్రామానికి చెందిన మంజులని ఇచ్చి వివాహం చేశారు.గత కొన్ని రోజుల నుంచి ఇద్దరు మధ్య తరచుగా గొడవలు జరుగుతూ ఉండడంతో, నెల 18న బంగారం తాకట్టు పెట్టిన విషయంలో గొడవపడింది. దీంతో మంజులను కొట్టగా ఆమె స్పృహ తప్పి పడిపోయినందున హైదరాబాద్ లో గాంధీ హాస్పిటల్ తరలించారు. అ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో రిసి విద్యార్థుల జయకేతనం





నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ ఇంటర్ బోర్డు బుధవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో జిల్లా కేంద్రంలోని రిసి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు కళాశాల కరస్పాండెంట్ చంద్రకళ వెంకట్ తెలిపారు. ఆ విద్యార్థులు అభినందించిన అనంతరం వారు మాట్లాడుతూ బైపీస్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో అహ్మద్ తుని షాఫ్ బేగం 980 9 దానీయ నజీష్ 987 కే అనన్య 985 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో కళాశాలకు చెందిన విజ్జి 468 వర్షిని 468 మార్కులు సాధించి టాపర్గా నిలిచారని తెలిపారు. బైపీసీ విభాగములు తరుణ్ సాయి ఏ భావన, కే హిమబిందు 48 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో మా కళాశాలకు చెందిన విద్యార్థులు 76.7శాతం ఎంపీసీ విద్యార్థులు 86.6 శాతం మార్కులు సాధించినట్లు వారు వెల్లడించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ విభాగంలో 66శాతం బైపీసీ విభాగం 83శాతం మార్కులు సాధించినట్లు వారు వెల్లడించారు. కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన వాగ్దేవి విద్యార్థులు





నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో బుధవారం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారు ప్రకటించిన ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించిన వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెకండియర్ బైపీసీ విభాగంలో మునావర్ ఫాతిమా 992 మార్కులు ఎంపీసి విభాగంలో సోనియా 990 మార్క్స్ జూనియర్ బైపీసీ విభాగంలో సఫూరా 438 మార్క్స్ జూనియర్ ఎంపీసీ విభాగంలో రేవంత్ రెడ్డి 466 మార్క్స్ ముజామిల్ 466 మార్క్స్ ఇర్ఫాన్ 465 నవనీత్ కుమార్ గౌడ్ 465 మార్క్స్ సాధించారని కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు వీరిని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ గారు ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ ఇదే ఆత్మవిశ్వాసంతో కష్టపడి చదువుతూ జిల్లా ఖ్యాతిని జాతీయస్థాయిలో చాటాలని విద్యార్థులకు సూచించారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే శక్తి కేవలం మనిషికి మాత్రమే ఉంటుందని జీవితంలో ఒక సక్సెస్ ఫుల్ పర్సన్ గా మారడానికి ఇటువంటి విజయాలు దోహద పడతాయని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్ సందీప్ రెడ్డి సిబ్బంది సాధిక్ అలీ, కళాశాల ప్రిన్సిపాల్ గీతా దేవి, ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో రావుస్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని రావుస్ జూనియర్ కళాశాలలో 2024 ఇంటర్ ఫలితాలలో రావోష్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 989 మార్కులతో జి కార్తీక్ యాదవ్ యాస్మిన్ తబస్సు మ్ రాష్ట్రస్థాయి ర్యాంకులలో నిలిచారు అదే విధంగా 988 మార్కులు సాధించిన ఆసియా బేగం సాధించింది. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో గాయత్రి 467 కే హర్షవర్ధన్ 467 ఎస్ మాధవి 464 బి పల్లవి 464 టీ దర్శత్ యాదవ్ 462 కె హరిత 460 మార్కులు సాధించారు మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో బి శ్రీను 437 మార్కులు ఎం భార్గవి 432 మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో జి అఖిల 463 ఎం రవి 452 ఫరీయా ఫిర్దోస్ 452 రెండవ సంవత్సరం బైపిసి విభాగంలో జి గాయత్రి 465 మార్కులు ఆర్ వెంకటేష్ 961 ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో ఎం అఖిల 982 మార్కులు సాధించారు వీరిని కళాశాల ప్రిన్సిపాల్ ఈ రామ్ కుమార్ యాజమాన్య సభ్యులు ఏ శ్రీనివాసులు కే శ్రీనివాసులు పి అమరేందర్ రెడ్డి బి రమేష్ రెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు

25 నుంచి ఇంటింటికి ఓటరు స్లిప్పుల పంపిణీ

నవతెలంగాణ వనపర్తి రూరల్

మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఏప్రిల్ 25 నుంచి ఇంటింటికి ఓటరు స్లిప్పుల పంపిణీ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎమ్ నగేష్ తెలిపారు బుధవారం నాడు ఆయన తన చాంబర్లో రాజకీయ ప్రతినిధులతో ఓటర్ స్లిప్పుల పంపిణీ గురించి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్లిప్పుల పంపిణీకి అందరూ సహకరించాలని వారం రోజులపాటు బీఎల్ఓల ద్వారా స్లిప్పుల పంపిణీ ప్రక్రియ చేయనున్నట్లు ఆయన తెలిపారు.సమావేశంలో ఆర్డీవో పద్మావతి ఫిషరీస్ అధికారి ముత్యాలప్ప బిజెపి ప్రతినిధి ప్రవీణ్ టిఆర్ఎస్ ప్రతినిధి జమీల్ కాంగ్రెస్ ప్రతినిధి వేనా చారి పాల్గొన్నారు

సెంటిమెంట్ తో ఓటెస్తే సమస్యలు వెంటాడుతాయి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- డీకే అరుణమ్మ మాటలు ప్రజలు అర్పించారు : దేవరకద్ర ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎంఆర్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

సెంటిమెంట్ తో ఓటు వేస్తే మనకు సమస్యలు వెంటాడుతాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి మధుసూదన్ రెడ్డి గారితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పచ్చి అబద్ధాలను కూడా నిజాలని చెప్పుతూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని ఆయన మండిపడ్డారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మోడి ప్రభుత్వం కానీ, కేసిఆర్ ప్రభుత్వం కానీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేశారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తూ.చ తప్పకుండా అమలు అవుతాయి అని, ఇప్పటికే కొన్ని హామీలు అమలు అవుతున్నాయన్నారు.కోడ్ వల్లనే కొన్ని అమలు చేయడం ఆగింది అని ఆయన స్పష్టం చేశారు. 10 సంవత్సరాలుగాబీఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని, వారిచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజలు బండకేసి కొట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇన్నాళ్లు ఇంట్లో కూర్చుని అసెంబ్లీ కి రాకుండా మొఖం చాటేసిన బీఆర్ఎస్ నాయకుడు బస్ యాత్ర పేరుతో కాంగ్రెస్ పార్టీ మీద అక్కసుతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 5 నెలలు పూర్తి కాకుండానే, మంజూరు చేసిన నిధులు, శంకుస్థాపనలు 10 వేల కోట్ల పైమాటే అని, 75 సంవత్సరాలుగా జరుగని అభివృద్ధి కేవలం 5 నెలలకే పురుడు పోసుకుంది అంటే రేవంత్ రెడ్డి గారికి మన మహబూబ్ నగర్ జిల్లా పైన ప్రత్యేక అభిమానం అని ఆయన స్పష్టం చేశారు. 5 నెలలకే ఇంతటి అభివృద్ధి ని కళ్ళారా చూస్తున్నాం, ఇంకా 4 సంవత్సరాల 5 నెలలు సమయం లో ఎంత అభివృద్ధి చేసుకోగలమో ఆలోచించండి అని మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ కూడా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సరియైన నిధులు కేటాయించకుండా లక్ష కోట్ల రూపాయల కాలేశ్వరం ప్రాజెక్టు కట్టి ప్రజాధనాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేసిందని ఎద్దేవా చేశారు. బీజేపి పార్టీకి రాముడి గుడి కోసం 1991 నుంచి 2019 వరకు పలు మార్లు ఓటు వేశారని, కాని మన మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం ఈసారి కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ , బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, ఎపి మిథున్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, బురుజు సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఆజ్మత్ ఆలి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఒకేషనల్ పరీక్షల్లో టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన సానియా

విద్యార్థినిని అభినందించిన కళాశాల యాజమాన్యం



నవతెలంగాణ వనపర్తి : ఇంటర్మీడియట్ ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో సానియా అనే విద్యార్థిని టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. బుధవారం ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పరీక్షల్లో వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థినిలు కళాశాలతో పాటు టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించి విజయదుందుబీ మోగించారు.(MPHW-F) ద్వితీయ సంవత్సరంలో సానియా అనే విద్యార్థిని 1000/960 మార్కులు సాధించి కళాశాల తోపాటు వనపర్తి టౌన్ ఫస్ట్ విజేతగా నిలిచింది. సుష్మా అనే విద్యార్థిని 1000/938 మార్కులు సాధించి కళాశాల రెండవ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభు లింగం,యాజమాన్య సభ్యులు ఎండి.చాంద్ పాషా, రాంరెడ్డి, పార్వతి లు విద్యార్థినిలను అభినందించారు. భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థినికి పలువురు అభినందనలు తెలిపారు.

పీహెచ్‌సి వైద్యాధికారులతో డిఎంహెచ్‌ఓ సమీక్ష సమావేశం



వనపర్తి : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జయచంద్రమోహన్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయచంద్ర మోహన్ మాట్లాడుతూ పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలను, పీహెచ్‌సీకి వచ్చిన ప్రతి పేషెంట్‌కు గౌరవం ఇవ్వాలన్నారు. రోగుల ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. వివిధ నిర్వహణజాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, పీహెచ్ సిలో అమలు చేస్తున్న ఆరోగ్య సేవల గురించి, వేసవిలో వడదెబ్బను నివారించడానికి పీహెచ్ సి, సబ్ సెంటర్‌ల స్థాయిలో తగిన ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉంచాలన్నారు. ఓపిడి, ఐపిడి సేవలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హిమోగ్లోబిన్ పెంచడానికి ఏ ఎన్ సి లకు సేంద్రియ పద్ధతిలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ఆరోగ్య అధికారి, పిహెచ్‌సి వైద్యాధికారి పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థి ప్రతిభ



ఆత్మకూరు : ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో 470 కి 466 మార్కులు సాధించి,రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన ఆత్మకూర్ విద్యార్థి వాకిటి కుమార్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన ఆత్మకూర్ విద్యార్థి వాకిటి కుమార్.అభినందనలు తెలిపిన పట్టణవాసులు తెలంగాణ ప్రభుత్వం బుదవారం విడుదల చేసిన ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాల్లో ఆత్మకూరు పట్టణానికి చెందిన మత్స్యకారుడిగా పనిచేసే వాకిటి పరశురాం,వాకిటి గోపాలమ్మల పుత్రుడు వాకిటి కుమార్ ఇంటర్మీడియట్ మొదటి సంత్సరం MPC లో 466/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు స్థానంలో నిలిచారు.మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించారు.ఎంపిసిలో 470 మార్కులకుగాను 466 మార్కులు లభించినట్లు ఆయన తండ్రి పరుశురాం తెలిపారు. ఇంగ్లీష్ 100కు 97, సాంస్కృతంలో 100కు 99 గణితం Aలో 75కు 75, గణితం Bలో 75కు 75,భౌతిక శాస్త్రంలో 60కు 60,రసాయన శాస్త్రంలో 60కు 60 లభించా యనివారు వివరించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ర్యాంకును తల్లిదండ్రులు,అధ్యాపకుల ప్రోత్సాహంతో మొదటి నుండి ఒక ప్రణాళిక ప్రకారం చదువుకున్నానని,అందువల్లే రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించానని కుమార్ తెలిపారు. రెండవ సంవత్సరంలో మరింత ప్రతిభ కనబర్చి మొదటి ర్యాంకును సాధించేందుకు కృషి చేస్తానని కుమార్ ఆనందాన్ని వ్యక్తం చేశారు .కుమార్ రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన సందర్భంగా ఆత్మకూరు పట్టణానికి,తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చిన కుమార్ ను పట్టణవాసులు, అధ్యాపకులు, బంధువులు, పలువురు నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల టాపర్లు వీరే



వీపనగండ్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ లో 86 మంది విద్యార్థుల గాను 53 మంది పాస్ కావడం జరిగింది 61.62 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది.ఎంపీసీ సెకండ్ ఇయర్ ఎంపీసీలో జానకి రాముడు 1000మార్కులకు 886, మొదటి స్థానం సాధించడం జరిగింది.రెండవ స్థానం జ్ఞానేశ్వరి 1000 మార్కుల గాను, 846 రావడం జరిగింది. బైపిసి సెకండియర్ లో అమృత 1000 మార్కులకు గాను 849 రావడం జరిగింది. నేహా 1000 మార్కులకు గాను 848 రెండవ స్థానం రావడం జరిగింది. సీఈసీ సెకండ్ ఇయర్ లో పూజిత 1000 మార్కులకు గాను 858, మార్కులు మొదటి స్థానం రావడం జరిగింది.రజిత 1000 మార్కుల గాను 735 రెండవ స్థానం రావడం జరిగింది. ఫస్ట్ ఇయర్ లో 70 మంది విద్యార్థులకు గాను 31 మంది విద్యార్థులు పాస్ కావడం జరిగింది. 44.28 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలు రాయడానికి ఈనెల 25 నుంచి మే 2 తేదీ వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉందని, పరీక్షలు వచ్చే నెల మే 24 ఉదయం ఫస్ట్ ఇయర్ మధ్యాహ్నం సెకండ్ ఇయర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ రామ్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

గురుకులంలో మెరిసిన ఆణిముత్యాలు





మదనాపురం :మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియెట్ విద్యార్థులు ఉత్తమ పలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జిఎస్ రవీందర్ తెలిపారు.బుధవారం నాడు వెలువడిన ఫలితాల్లో సెకెండ్ ఇయర్ ఎంపిసిలో కార్తిక్ సాగర్ 978 మార్కులు, బైపిసిలో 947 మార్కులతో మనికంటేశ్వర్ ఉత్తమ పలితాలు సాధించారని వెల్లడించారు.అదేవిదంగా మొదటి సంవత్సరం ఎంపిసిలో అభిలాష్ 459 మార్కులు, బైపిసిలో విష్ణువర్ధన్ 422 మార్కులు పొందారని సూచించారు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడారు.కళాశాల లెక్చరర్ల బృందం చేత ఎంతో చక్కగా చదివి మంచి ఫలితాలను విద్యార్థులు సాధించారన్నారు.సెకెండ్ ఇయర్ ఎంపిసిలో ఒకరు, బైపీసిలో ఇద్దరు ఫెయిల్ అయ్యారన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ..

ఆత్మకూరు:ఆత్మకూరు మున్సిపాలిటీలోని మొదటి వార్డు ఖానాపురం గ్రామం నందు బుధవారం కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు వారి బంధువుల వివాహానికి మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి హాజరైనారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో నియోజకవర్గ యువజన సంఘం నాయకులు తులసిరాజు,అమరచింత పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ ,సతీష్, ఆత్మకూరు మండలం మైనార్టీ యువజన అధ్యక్షులు రఫీక్, వంశీ ,తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ విద్యార్థినిల ప్రతిభ

పెబ్బేరు: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు లో పెబ్బేరు ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో హిమజ 980 మార్కులు బైపీసీలో రేణుక 981 మార్కులు ఎం ఇ సి లో విజయలక్ష్మి 895 సీఈసీ లో నాగజ్యోతి 913 లతో మరియు మొదటి సంవత్సరం ఎంపీసీలో శ్రీజ 462, బైపీసీలో కళ్యాణి 430 ఎంఈసి లో కవిత 478సీఈసీ లో హేమలత 391మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ రాయిస్ ఫాతిమా, అధ్యాపక బృందం అభినందించారు.

డిప్లమా టెక్స్ టైల్స్ కోర్సు కు దరఖాస్తులు ఆహ్వానం

వనపర్తి రూరల్ :2024 25 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రంలోని యువతకు మూడు సంవత్సరాల డిప్లమా కోర్సులో శిక్షణకు గాను ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ బర్గా ఒడిశా రాష్ట్రం వారు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నారని ఇందుకుగాను తెలంగాణకు తొమ్మిది సీట్లను కేటాయించడం జరిగిందని చేనేత మరియు జౌళి శాఖ సహాయసంచాలకులు పి గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఒక సీటుకు ఈ డబ్ల్యూ ఎస్ కు రిజర్వ్ చేయబడినదని తెలిపారు. శిక్షణ కొరకు అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి తేదీ 16 7 2024 నాటికి బీసీ జనరల్ కేటగిరి వారు 15 నుండి 23 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండవలెనని ఎస్సి, ఎస్టీ కేటగిరి వారు 15 నుండి 25 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండవలెనని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తులను ది ప్రిన్సిపల్ ఎస్పీకేఎం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ వెంకటగిరి 524132 చిరునామాకు తేదీ 10 6 2024 లోపు పంపాలని మిగతా వివరముల కొరకు సహాయ సంచాలకులు చేనేత జౌలి శాఖ జోగులాంబ గద్వాల కార్యాలయమును సంప్రదిం చగలరని ఆయన తెలిపారు.

వివాహ వేడుకకు జెడ్పీటిసి హాజరు

మదనాపురం:మదనాపురం మండలంలోని ఆయా గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలకు జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ బుధవారం హాజంయ్యారు.అజ్జకోలు గ్రామానికి చెందిన డిఎస్ నారాయణ కుమారుడు,కొన్నూర్ ఉపసర్పంచ్ రఘునాథ్ రెడ్డి కుమారుడు,మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ భవాని రెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, మదనాపురం అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ర్యాంకులతో జాగృతి ప్రభంజనం



నవ తెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని జాగృతి జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం వెలువడిన ఫలితాల్లో రాష్ట్ర, ఉమ్మడి జిల్లా స్థాయి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. టాప్ మార్కులు సాధించి మరోసారి కళాశాల పేరును అగ్రస్థానంలో నిలబెట్టారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో వెయ్యి మార్కులకు గానూ బి.నిఖిత 991 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించారు.అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కె. అంజలి వెయ్యి మార్కులకు గానూ 988 మార్కులు, సానియా ఖాన్ 987, అక్షిత 987, ఈ.మానస 985, కె.రాహుల్984 మార్కులతో రికార్డు సాధించారు. ద్వితీయ సంవత్సరం సిఈసీలో మేఘన 931 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో విజయఢంగా మోగించారు. మెదటి సంవత్సరం ఎంపీసీలో కె.మేఘన కె. భవ్య, యం.చరితలు 470 మార్కులకు గానూ 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఆర్.ప్రవళిక 465, హరికృష్ణ 464, శ్వేత, కృష్ణ 463, భవ్యశ్రీ, నర్మద, వీరేంద్రచారి, దానేశ్వరిలు 462 మార్కులతో ర్యాంకులు సాధించారు. మొదటి సంవత్సరం బైపీసీలో టి.లక్ష్మి 440 మార్కులకు గానూ 434, శిల్ప 431, జ్ఞానేశ్వరి 430 మార్కులతో మరోసారి వనపర్తి జిల్లాలో సత్తాను చాటారు. మొదటి సంవత్సరం సీఈసీలో యు.సుమంత్ 462, సూర్య 458 మార్కులతో ఉమ్మడి జిల్లా టాపర్లుగా నిలచారని యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్, యాజమాన్య సభ్యులు భాస్కర్, శ్యాం కుమా౦, సత్యనారాయణలు ర్యాంకులు సాధించిన విద్యార్థులను శాలువాలు, బొకేలతో సత్కరించి మెమొంటోలను అందజేసి అభినందించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో కార్పొరేట్ స్థాయి మార్కులతో స్టేట్ ర్యాంకులతో పాటు జిల్లా ఫస్ట్ ర్యాంకులను సాధించి ఉమ్మడి జిల్లాలో సంచలనాలు సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి కళాశాల అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ర్యాంకులతో స్కాలర్స్ విజయదుందుబీ



నవ తెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి విజయదుందుబీ మోగించారు. ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసిలో 440 మార్కులకు గానూ యశశ్రీ 438 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకుతో రికార్డు సృష్టించారు. స్రవంతి 437, సుమయ్యానాజీనీర్ 437 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించారు. షజహజస్త తహినియత్ 436, బి.శిరీష 436 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, ఎస్.హన్సిక , సైబ సబ్రీన్, బి. శిరీషలు 435 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకులు సాధించారు. ఎస్.ఇందు 434 మార్కులతో స్టేట్ 5వ ర్యాంకు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గానూ కె.అభినయకృష్ణ, డి.రాజులు 465 మార్కులు, సోని 464, పి.నర్మద, కె.తనూజ 462 మార్కులు, బి.భవాని 458, జాహ్నవి, హర్షిత్ 457 మార్కులు సాధించారు. అలాగే సీఈసీ లో 470 మార్కులకు గానూ 463,హర్షిత 458 మార్కులతో విజయదుందుబీ మోగించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 1000 మార్కులకు గానూ ప్రశాంతి 988 మార్కులు, పి. అనుశ్రీ 983 మార్కులతో విజయఢంకా మోగించారు. బైపీసీలో యం.డి.కౌసర్ 984 మార్కులు,సుమయనూర్ 982, కె.అరుణ 981 మార్కులు సాధించారు.సీఈసీలో జి.వర్ష 925,ఆయేష రుబిన్ 904 మార్కులు సాధించారు.ఎంఈసీలో ఎ.బి.శశి905 మార్కులు సాధించారు.రాష్ట్ర,జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఎ.శ్రీధర్ మధుసూదన్ గుప్త, డైరెక్టర్లు డాక్టర్ పి.జగదీశ్వర్,డాక్టర్ జి.వరప్రసాదరావు,బి.నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎల్. సత్యనారాయణ రెడ్డిలు పూలబొకేలతో అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించిన అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులను వారు అభినందించారు.



B. యశశ్రీ 438 BPC State 1st | P. స్రవంతి 437 BPC State 2st



P.సుమయ్య నజినిన్ 437 BPC State 2st | K.అభినయ కృష్ణ 465 MPC | D.రాజు 465 MPC | K.చందు 463 CEC

ఇంటర్‌లో 'సి.వి.రామన్' విజయయాత్ర

వనపర్తి : విద్యా రంగంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని సి.వి.రామన్ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి విజయయాత్రను కొనసాగించారు. కళాశాల స్థాపించిన నాటి నుంచి నేటి వరకు తనదైన రికార్డును సి.వి.రామన్ విద్యార్థులు నమోదు చేస్తున్నారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులలో దాని అంతర్గతంగా దాగిఉన్న విజ్ఞానాన్ని వెలికితీస్తూ అత్యుత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దడంలో సి.వి.రామన్ జూనియర్ కళాశాల సఫలీకృతమైందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కె.లావణ్య 988 మార్కులు, కె.జశ్వంత్ 985, జి.ప్రనిత 984, పి.సాయితేజ 984, కె.పావని 983, జి.శివతేజ 981, ఎ.గ్రీశ్మ 981, పి.నిఖిత 980, ఎ.ఓమేష్ యాదవ్ 980, జె.శ్రీకాంత్ 980, సానియా భేగం 980 మార్కులతో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. అలాగే బైపీసీలో కె.రాజు 972, ఎ.రేణుక 957, కె.దీనా 951 మార్కులు సాధించారు. ఎంఈసీలో బి.గోవర్ధన్ 975, ఎ.రిషికాగౌడ్ 973, సీఈసీలో యం.డి.రేష్మ 949, టి.మదన్ గోపాల్ 940 మార్కులతో ర్యాంకులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ ఫలితాల్లో కె.అంజలి, వి.సాయి భవాని, బి.విశ్వతేజ, కె.అక్షిత, యం.తులసిలు 470 మార్కులకు గానూ 467 మార్కులు సాధించి విజేతలుగా నిలిచారు. అలాగే సి.చాతుర్య, యన్ సాయి జోష్నవి, యం.సరిత, కె.అనిల్, టి.చరణతేజ, ఆర్.కౌశిక్ రామ్, ఆర్.సంధ్య, తరీష్‌లు 466 మార్కుల చొప్పున సాధించారు. కె.అలేఖ్య, అర్షియా, యు.కవిత, ఎ.చరణ్, టి.రంజిత్ కుమార్, కె.భూపతి లు 465 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో డి.స్వేత 433, ఎ.నవ్య 430, లోకేష్ నాయక్ 425, యన్. నందిని 424, జి. అంజలి 421 మార్కులతో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారు. ఎంఈసీలో యస్.లక్ష్మినారాయణ 374 మార్కులు సాధించారు. సీఈసీలో యం.వెంకట్ 489 మార్కులు సాధించి ర్యాంకర్లుగా నిలిచారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.వీరయ్య, డైరెక్టర్స్ కె.వెంకటేశ్వర్లు, కె.కుమారస్వామి, ప్రిన్సిపల్ జి.యస్.యస్ ప్రకాశ్, మల్లిఖార్జున్, సీనియర్ అధ్యాపకులు వెంకటరమణ, జమీర్ అహమ్మద్ ఖాన్, వెంకటేశ్వర్‌రెడ్డి, వినయకుమార్, శేఖర్‌గౌడ్, రవికుమార్, రఘు సన్మానించి అభినందించారు.



పెండింగ్ వేతనాలు చెల్లించాలని కార్మికుల నిరసన

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు బుధవారం పారిశుద్ధ్య భద్రత పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు సంబంధించిన వేతనాలు చెల్లించాలని ఆసుపత్రి ఎదుట భోజన సమయంలో నిరసన చేపట్టారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు పి సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు వై రంగయ్య ఆసుపత్రి బ్రాంచ్ అధ్యక్షులు జి శ్రీను నాయకులు కార్మికులు నరసింహ రాజేష్ దుర్గా స్వామి కుమార్ ఆంజనేయులు శ్రీకాంత్, ప్రశాంత్, కవిత, రాణి ,మంజుల రావేలమ్మ శకుంతలమ్మ ,రాములమ్మ, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే పాలన

- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి : ఇందిరమ్మ రాజ్యం లో ప్రజలకు ప్రజాపాలన చేరువ చేయాలన్న ఉద్దేశంతో గ్రామాలలో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యాలయాల ఏర్పాటుతో ప్రజలకు ప్రజాప్రతినిధులకు మధ్య సమన్వయం మెరుగుపడుతో పాటు ప్రజల వ్యయ, ప్రయాసలు దూరమవుతాయని ఎంఎల్ఏ పేర్కొన్నారు. బుధవారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు వారి వారి సమస్యలను నమోదు చేయించవచ్చున్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల మంజూరి కోసం, కళ్యాణ లక్ష్మి దరఖాస్తులు సైతం ఈ కార్యాలయంలో అందించవచ్చునని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి మండల స్థాయి క్యాంపు కార్యాలయాన్ని ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ క్యాంపు కార్యాలయంలో వనపర్తి లోని ఎమ్మెల్యే ప్రధాన క్యాంపు కార్యాలయంకు సంబంధించిన వ్యక్తులు పనిచేస్తారని ఎప్పటికప్పుడు మండల స్థాయి క్యాంపు కార్యాలయం సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తారని ఆయన అన్నారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ కుమార్, ఎంపీటీసీ విజయలక్ష్మి, ఓమేష్ మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, సింగల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ప్రస్తుత మాజీ సర్పంచ్ సతీష్ కుమార్, ప్రకాష్, బెస్త నారాయణ, లక్ష్మారెడ్డి, సొన్నతిరమేష్, రవినాయక్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | ఏప్రిల్ 25, 2024 | www.navatelangana.com

పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

- డీఆర్‌డీఓ నరసింహులు



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లోని పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలలో సంబదిత శాఖ అధికారులు మౌలిక వసతులు కల్పించాలని మహబూబ్ నగర్ డిఆర్‌డిఓ నరసింహులు సూచించారు. బుధవారం ఊరుకొండ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని మరియు రేవల్లి పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వస తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎండ దెబ్బ తగలకుండా టెంట్, తాగునీరు, విద్యుత్, ర్యాంప్, దివ్యాంగులకు, వృద్దులకు వీల్ చైర్ సదుపాయం మొదలగు మౌలిక వసతులను కల్పించాలని కోరుకుంటూ ఆయా పోలింగ్ కేంద్రాలు ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు మోతిలాల్, దివ్య, బి ఎల్ వోలు, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ హక్కుల సాధన కోసం ఏకం కావాలి

- మోసం చేసిన పార్టీలను భూస్థాపితం చేస్తాం
- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్మూరు రాములు



నవతెలంగాణ - తెలకపల్లి

రాష్ట్రంలో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ సంబండ కులాలు రాజకీయ హక్కుల సాధన కోసం ఏకం కావాలని తెలంగాణ రాష్ట్ర దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్మూరు రాములు మాదిగ అన్నారు. బుధవారం తెలంగాణ దండోరా అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రానికి చేరుకున్న వారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఉన్నాయని, ఈ రెండు పార్టీలను పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఓటర్ మహాశాయులకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు మాదిగలను మోసం చేశాయని ఈ పార్టీలు భూస్థాపితం అయ్యేవరకు పోరాటాలు చేస్తామని అన్నారు. తెలంగాణా దండోరా ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో ప్రజలను చైతన్యం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు మంతటి గోపి మాదిగ,తెలంగాణా దండోరా రాష్ట్ర కార్యదర్శి దర్శనాల సాయి కుమార్ మాదిగ,తెలంగాణా దండోరా నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లపాగా జాన్ మాదిగ, మండల నాయకులు కొమ్ము రామస్వామి మాదిగ, మామిళ్ళ పల్లి కరన్న మాదిగ, బి శివ,పరమేష్,అభిరామ్ ,తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో ఈనెల 19.04.2024నా రాత్రి సమయంలో సాతాపూర్ గ్రామానికి చెందిన సంగనమోని సలేశ్వరం యొక్క ఆరు గొర్రె పొట్టేళ్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలిం చారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరపగ బుధవారం అట్టి గొర్రె పొట్టేళ్లను దొంగలించిన తల్పానూర్ గ్రామానికి చెందిన పెద్ద గళ్ళ సాయికుమార్, గాలిగళ్ళ బాలకృష్ణ మరియు వెనజర్ల గ్రామానికి చెందిన కావలి మహేష్ అను ముగ్గురి నుండి ఆరు గొర్రెపొట్టేలను మరియు ఒక టవేరా బండిని సీజ్ చేసి ముగ్గురు వ్యక్తులను జ్యుడీషియల్ రిమాండ్కు తరలించినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

వివాహ వేడుకల్లో మంత్రి జూపల్లి..



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరధిలోని వివిధ గ్రామాలైన జొన్నల బొగుడ, పెద్దకొత్తపల్లి,దేవుల్ తిరుమలాపూర్,వెన్న చర్ల, ముష్టిపల్లి,మరికల్ గ్రామాలలో జరిగిన వివాహ శుభకార్యాలల్లో బుధవారం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమం లో పెద్దకొత్తపల్లి మండలం జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య, పెద్దకొత్తపల్లి మాజీ సింగల్ విండో చైర్మన్ డి. బాలస్వామి, వెన్నచర్ల గ్రామ ఎంపీటీసీ డి. రవికుమార్,పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వరరావు,గోపాల్ రావు, రమేష్ రావు,డాక్టర్. కురుమూర్తి,మాజీ ఎంపీటీసీ బద్య నాయక్,ఓయూ నాయకులు గుమ్మకొండ రమేష్,గ్రామ మాజీ డిప్యూటీ సర్పంచ్ జి.పర్వతాలు,ముష్టిపల్లి గ్రామ నాయకులు శ్రీనివాస్ యాదవ్,కవి గాయకుడు గాదారి చంద్రశేఖర్,వి.బాలింగ చారీ,బై రాముడు, జంగం పెద్దనాగరాజు, వంగూరి రామ్ ప్రసాద్, శంకర్,మల్లేష్ తదితరుల పాల్గొన్నారు.

తాగునీరు అందించే బాధ్యత నాది

- వంగ రాజశేఖర్ గౌడ్



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోని చౌటబెట్ల గ్రామంలో త్రాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో త్రాగునీటి సమస్య తలెత్తకుండా పూర్తి చర్యలు తీసుకుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు వంగ రాజశేఖర్ గౌడ్ అన్నారు ఈరోజు గ్రామంలో అధికారులతో ఆయన సమావేశమై గ్రామంలో నెలకొన్న నీటి సమస్యల గురించి అధికారులకు వివరించారు. ప్రతిరోజు ఇంటింటికి త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకల్లో మంత్రి జూపల్లి..

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్ మండల పరిధిలో గల మొలచింతల పల్లి, ముక్కిడ, గుండం, గ్రామాలలో పలు వివాహ కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

బుధవారం రోజున 4 నామినేషన్లు

- రిటర్నింగ్ అధికారి ఉదయ్ కుమార్



నవ తెలంగాణ- కందనూలు

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి బుధవారం నాలుగు (04) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. 01) విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా ఒగ్గు వినయ్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు,02) ఇండియా ప్రజాబంధు పార్టీ అభ్యర్థిగా విసనకర్ర అమర్నాథ్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు,03) ఇండిపెండెంట్ అభ్యర్థి గీత తన రెండవ సెట్టు నామినేషన్,04) ఇండిపెండెంట్ అభ్యర్థి లంద బిక్షపతి తన రెండవ చెట్టు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటివరకు 15 మంది అభ్యర్థులు మొత్తం 23, నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి ఉదయ్ కుమార్ తెలిపారు. గురువారం 3 గంటల వరకు మాత్రమే నామినేషన్లు దాఖలు చేసేందుకు తుదిగడువు ఉంటుందని తెలిపారు. గురువారంతో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందన్నారు.

అంబేద్కర్ విగ్రహం..
ముసుగు తొలగించరూ..?

- మూడేళ్లు గడుస్తున్న పట్టించుకోని వైనం
- విగ్రహం ఆవిష్కరణ చేపట్టాలంటున్న స్థానికులు

'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రచయితగా.. బహు విద్యా బుద్ధిశాలిగా.. సర్వ మానవ హక్కులను ఆశించిన మానవతా వాదిగా.. నేడు యావత్ లోకం గుర్తిస్తున్న సమయం..! అంటూ యువత చర్చించుకుంటున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు.. అందరివాడు అంటూ కుల మతాలకు అతీతంగా, రాజకీయ విభేదాలు చూడక పట్నణాలు పల్లెలు తేడా లేక ఆయన విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారని చెప్పవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో యువజన సంఘం సభ్యుల్లో అవగాహన లోపం మనస్పర్ధలు కారణంగా కొన్నిచోట్ల విగ్రహాల ఆవిష్కరణకు అంతరాయం ఏర్పడుతుందని చర్చించుకుంటున్నారు. మండల పరిధిలోని కొండనాగుల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు అంతరాయంపై ' నవ తెలంగాణ కథనం..



నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని కొండనాగుల గ్రామంలో గత మూడేళ్ల క్రితం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం గ్రామ పంచాయతీ ముందు ప్రధాన రహదారి పక్కన యువజన సంఘం సభ్యులు ఏర్పాటు చేశారు. విగ్రహం చుట్టుతా ఫ్రెండ్షింగు ఏర్పాటు చేసి పూల చెట్లను కూడా ఏర్పాటు చేశారు. విగ్రహం వద్దకు వెళ్లి దండలు వేసేందుకు కూడా నిచ్చెన మెట్లను ఏర్పాటు చేసుకున్నారు. విగ్రహం పనులు పూర్తి అయినప్పటికీ విగ్రహం ఆవిష్కరించి ముసుగు తొలగించడం లేదని చర్చించుకోవడం వినిపిస్తోంది. ప్రతిరోజు ప్రధాన రహదారి గుండా మండల కేంద్రానికి అధికారులు నాయకులు ప్రజా ప్రతినిధులు వస్తున్నారు పోతున్నారు కానీ చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల గ్రామస్తులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యువజన సంఘం సభ్యులను పిలుచుకొని విషయం ఏమిటని ఎందుకు విగ్రహం ప్రారంభించుకోవడంలేదని ఎవరు అడగడం లేదని అందుకే విగ్రహం ప్రారంభి ంచడం ఆలస్యం అవుతుందని మరికొందరు అభిప్రా యపడుతున్నారు. విగ్రహం ఆవిష్కరిం చుకునేందుకు ఎంతో సంతోషంగా యువకులు విగ్రహం తెచ్చుకున్నప్పటికీ ఆవిష్కరణకు సంబంధించి మాత్రం బహిరంగ సభ ఏర్పాటుకు సంబంధించి ఖర్చు వేయాల పట్ల వెనుకబడి ఉన్నారని మరికొందరు సభ్యులు విచారం వ్యక్తం చేస్తున్నారు. కొన్నాల గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు రాజకీయ నాయకులు అధికారులు గ్రామంలోని యువకులందరూ కలిసి అంబేద్కర్ యొక్క విగ్రహం ప్రారంభించి ముసుగు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పందించాలని యువజన సంఘం సభ్యులకు తగిన సహాయ సహకారాలను అందించి అంబేద్కర్ యొక్క విగ్రహమును కొండనాగుల గ్రామంలో ఆవిష్కరించేందుకు తన వంతు కృషి చేయాలని గ్రామస్తులు యువకులు కోరుతున్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాటాలకు సిద్ధం కావాలి

- ప్రముఖ జర్నలిస్ట్ కె.వి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్

దేశంలో బిజెపి మతోన్మాదం పేరుతో దాడులు చేస్తా ఉందన్నారు దీనికి వ్యతిరేకంగా యువత పోరాటాలకు సిద్ధం కావాలని ప్రముఖ జర్నలిస్టు కేవీ వెంకటేశ్వర్లు అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శివ శంకర్ వరప్రసాద్ అధ్యక్షతన వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రముఖ జర్నలిస్టు కేవీ వెంకటేశ్వర్లు మాజీ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏపీ మల్లయ్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శివ వర్మ మాట్లాడుతూ దేశంలో బిజెపి మతోన్మాదం పేరుతో దాడులు చేస్తా ఉందన్నారు దీనికి వ్యతిరేకంగా యువత పోరాటాలకు సిద్ధం కావాలని వారి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు. ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయక మతం పేరుతో ఈ ఎన్నికల్లో లబ్ది కోసం రాజకీయాలు చేస్తుందన్నారు నేటి ప్రభుత్వాలు యువతను పట్టించుకోవడం లేదన్నారు ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను జాబ్ క్యాలెండరును ప్రకటించి ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని అన్నారు. కానీ ప్రభుత్వ రంగ సంస్థలని అమ్మేశపనిలో ఈ ప్రభుత్వాలు ఉన్నాయి దీనికి వ్యతిరేకంగా యువత సమరసిత పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలిపించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ కొల్లాపూర్ మండల కార్యదర్శి బాలు నాయక్ ,నాయకులు శేఖర్ మధు శివ బాలు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి

- తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి
- ఎంపీడీవో కృష్ణయ్య



నవతెలంగాణ- తెలకపల్లి

మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామీణ ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. బుధవారం మండలంలోని గ్రామీణ ఉపాధి పనుల నిర్వహణలో భాగంగా మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి, గట్టునెల్లికుదురు గ్రామాల్లో కొనసాగుతున్న చెరువుల పూడికతీత పనులను పరిశీలించారు. పని ప్రదేశంలో త్రాగునీరు, నీడకొరకు టెంట్, మెడికల్ కిట్ మొదలగునవి ఏర్పాటు చేయించి ఓటు హక్కు వినియోగంపై ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచనలు చేశారు అనంతరం మండల సమావేశపు హాలులో మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శులు, ఈజీ యస్ సిబ్బందితో వారాంతపు సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణయ్య తో పాటు ఎంపీ ఓ వెంకట్, ఏపీవో మల్లేష్, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలి

జిల్లా పౌరసరఫరల అధికారి ఏ .నర్సింగ్ రాజు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

వరి కొనుగోలు కేంద్రాల వద్ద లేకుండా చూడాలని జిల్లా పౌర సరఫరాల అధికారి నర్సింగ్ రాజు అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని దేవునితిర్మలాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం జిల్లా పౌరసరఫరాల కార్యాలయ అధికారి నర్సింగ్ రాజు ఆకస్మిక తనకి చేసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని, కొనుగోలు సవ్యంగా జరగాలని రైతుల నుండి ప్రతి గింజలు కొనుగోలు చేయాలని, గన్ని బ్యాగుల కొరత లేకుండా చూడాలని ఆయన సిబ్బందికి సూచించారు. అదేవిధంగా రైతులు బయటి వ్యాపారస్తులకు వరి ధాన్యాన్ని అమ్మకూడదని రైతులకు సూచించారు. ఆయన వెంట పి రామ్మోహన్, డిప్యూటీ తాసిల్దార్ తదితరులు ఉన్నారు.

ఒక ఎంపీ 3 జిల్లాలు

- 7 అసెంబ్లీ నియోజకవర్గాలు
- 14 లక్షల 77, ఓటర్లు



నవతెలంగాణ అచ్చంపేట

దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలు జరుగు తున్నాయి. అందులో భాగంగానే 17వ పార్లమెంట్ నియోజకవర్గం లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం ఎస్సీ షెడ్యూల్ క్యాస్ట్ కు రిజర్వ్ చేయబడింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విభజన సందర్భంగా ప్రత్యే కంగా నాగర్కర్నూల్ జిల్లా 2016 లో నూతన జిలా_గా ఏర్పడింది. గద్వాల , వనపర్తి, నాగర్ కర్నూల్ మూడు జిల్లా లకు ఒక ఎంపీ పార్లమెంటు నియో జకవర్గం గా విస్తరించబడింది. 14 లక్షల డెబ్బై 77 వేల 339 ఓటర్లు ఉన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 20 మండలాలు ఉన్నాయి. అచ్చంపేట నియోజ కవ ర్గంలో చారకొండ, వంగూరు, ఉప్పునుంతల, అచ్చ ంపేట, బల్మూర్, లింగాల, అమ్రాబాద్, పదర మండలాలు ఉన్నాయి.గద్వాల జిల్లాలో 12 మండలాలు ,1 డివిజన్ కేంద్రం ఉన్నాయి. 6 లక్షల 64,971 జనాభా వున్నారు.

వనపర్తి జిల్లా లో 14. మండలాలు,

1 రెవెన్యూ డివిజన్ కేంద్రం, 223 రెవిన్యూ గ్రామాలు, 25 గ్రామపంచాయతీలు ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్లు , 20 మండలాలు ఉన్నాయి. ఏ రాజకీయ నేపథ్యప్రస్తుతం దేశవ్యాప్తంగా లోక్సభ ఎన్నికల జరుగు తున్నాయి. నాగర్ కర్నూల్ లోక్సభ నియోజ కవర్గంలో భారత రాష్ట్ర సమితి నుండి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బిజెపి పార్టీ నుండి భరత్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నుండి డాక్టర్ మల్లు రవి బరిలో ఉన్నారు. మరో కొందరు ఇండిపెండెంట్ అభ్యర్థులు లోక్ సభ ఎన్నికల్లో పోటీ పడనున్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో బిజినపల్లి గురుకుల విద్యార్థుల హవా

బీజేనేపల్లి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో బుధవారం రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో బిజినపల్లి గురుకుల విద్యార్థుల హవా కొనసాగింది. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో బైపిసి విభాగంలో ఎన్ శివాజీ 958/1000 మొదటి స్థానంలో నిలవగా, కే నరేందర్ 943/1000, ఏ గణేష్ 928/1000, ఏం సాయి కిరణ్ 924/1000, శివ కృష్ణ 910/1000, మార్కులను సాధించారు, ఎంపీసీ విభాగంలో టి కిషోర్ 945/1000 మొదటి స్థానంలో నిలువగా ఏం రాఘవేందర్ 909/1000, సిహెచ్ ప్రదీప్ 908/1000 మంచి మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 100% ఉత్తీర్ణత సాధించగా ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభా గంలో ఎన్. దినేష్410/470, రేవంత్ 388/ 470, ఎం హరి ప్రసాద్ 371/470, బైపీసీ లో బి రాజేష్384/440,రాహుల్384/440 మార్కులను సాధించారు.ఉత్తీర్ణత పొందిన విద్యార్థులను కళాశాలప్రిన్సిపాల్ సుమతి అభినందించారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో తిమ్మాజిపేట విద్యార్థుల హవా

- విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ అభినంధనలు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఇంటర్మీడియట్ ఫలితాలలో భాగంగా సి వరలక్ష్మి సెకండియర్ ఎంపీసీ లో 942 అత్యధిక మార్కులు సాధించి కాలేజీ టాపర్ గా నిలిచిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ వెంకన్న తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూని యర్ కళాశాల విద్యార్థులు ప్రథమ సంవ త్సరంలో 62శాతం పాస్ కాగా ద్వితీయ సంవత్సరంలో 85శాతం పాస్ అయ్యారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో చేగుంట గ్రామానికి చెందిన సి వరలక్ష్మి 942/1000 మొదటి స్థానంలో నిలువగా జీ వరలక్ష్మి 901/1000, ఏ బాలరాజ్ 870/100, మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో అఖిల 886/1000, సి పూజిత 884/1000, ఆర్ శ్రీలత 876/1000, మార్కులు సాధించారు. అలాగే సిఇసి విభాగంలో ఏం ఎస్ డి ముస్కాన్ 743/1000, అమీనా 714/1000, జి శిరీష 647/100, మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో మొదటి స్థానంలో ఏం అనుష 439/470, మొదటి స్థానంలో నిలువగా వి అంకిత 433/470. ఎస్ దీపక్ కుమార్ 429/470, మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో కె మల్లేశ్వరి 396/440 మొదటి స్థానంలో నిలువగా ఎస్ సవిత 393/440, జి ప్రశాంత్ 391/440 మార్కుల సాధించారు. సిఈసి విభాగంలో ఎం పల్లవి 447/500, మొదటి స్థానంలో నిలువగా సి శ్రావణి 438/500, పి నాగలక్ష్మి 404/500, మార్కులు సాధించారు. ఉత్తీర్ణత పొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రమణ ఆయా గ్రామస్తులు అభినందించారు.

ఆధార్ కోసం కష్టమర్ల నిరీక్షణ

నవతెలంగాణ కొల్లాపూర్

ఆధార్ సెంటర్లలో పాత లాప్టాప్ లతో సరిగ్గా పనిచేయడం లేదని సాంకేతిక సమస్యలు వచ్చాయని ఆధార్ సెంటర్లు మూతపడ్డాయి. ఆధార్ కార్డులో సమస్యలను సరి చేసుకోవడానికి కొత్త ఆధార్ కార్డు తీసుకోవడానికి వస్తున్న కస్టమర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేగవంతంగా నిరంతరం పనిచేసేందుకు పాత లాప్టాప్ లను తొలగించి కొత్త లాప్టాప్ లో సర్వీసు అందించి రెండవ ఆపరేటర్‌కు అవకాశం ఉండే విధంగా చూడకపోవడంతో యుఐఏఐ నిర్లక్ష్యంతోనే ఆధార్ సకాలంలో కస్టమర్లకు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కస్టమర్ల ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఒక వ్యక్తికి ఆధార్ తీసుకుంటే 90 రోజులలో ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉన్న ఏడు నెలలు దాటిన పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టి హైదరాబాదులోని ఆధార్ బ్రాంచ్ కి పలుమార్లు తిరిగిన పని కాలేదన్నారు. ఆధార్ యుఐఏఐ నిర్లక్ష్య ధోరణితో పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు .ఇప్పటికైనా ఆధార్ పనిచేసేందుకు సెంటర్లలో ఇబ్బందులు గ్రహించి వాటిని పరిష్కరించి వేగవంతం చేయాలని పలువురు కస్టమర్లు కోరుతున్నారు.

కేజీబీవీ లో విద్యార్థినుల ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ -బల్మూరు

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులను ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ఎస్ఓ లలిత తెలిపారు. సీఈసీ లో మొదటి సంవత్సరం 32 మంది విద్యార్థులకు 28 మంది ఉత్తీర్ణత సాధించి 27శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో కె శ్రీవల్లి417/500, సాధించినట్లు తెలిపారు. సీఈసీ రెండో సంవత్సరంలో 28 మంది విద్యార్థినీలకు గాను 25 మంది ఉత్తీర్ణత సాధించి 89శాతం ఉత్తీర్ణత పొందారు కే చందన 859/1000 ఉత్తమ మార్కులు సాధించినట్లు తెలిపారు. ఎంపిహెచ్ డబ్ల్యు మొదటి సంవత్సరం లో40 మంది విద్యార్థులకు గాను37 విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించగా 91శాతం ఫలితాలను సాధించినట్లు తెలిపారు. ఎం పి హెచ్ డబ్ల్యు రెండో సంవత్సరంలో 36 మంది విద్యార్థులకు గాను 33 మంది విద్యార్థులను ఉత్తీర్ణత సాధించి 91శాతం ఫలితాలను సాధించినట్లు ఎం పల్లవి 904/1000 సాధించి విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రతిభ





నవ తెలంగాణ- కొల్లాపూర్

పెంట్లవెల్లి గ్రామానికి చెందిన సాధారణ ఆటో డ్రైవర్ కుమార్తె బి కళ్యాణి సిఈసి రెండో సంవత్సరంలో 915/1000 రాష్ట్రస్థాయి మార్కులు సాధించిందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వినయ్ కుమార్ తెలిపారు. బుధవారం వెలువడిన తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల కొల్లాపూర్ విద్యార్థినిలు అత్యధిక మార్కులతో ప్రతిభను కనబరిచారు. ఎంపీసీలో 2 సంవత్సరంలో కే మౌనిక 859/1000, సీఈసీ ద్వితీయ సంవత్సరంలో సమ్రీన్ బేగం 837/1000, బైపీసీ ద్వితీయ సంవత్సరంలో పి సాయి జయమ్మ 829/1000, మార్కులు సాధించారు అలాగే ప్రథమ సంవత్సరం ఎంపీసీలో జి గాయత్రి 409/470, బైపీసీలో జి కుసుమకుమారి 383/440, జి ఐశ్వర్య 363/440, సీఈసీలో బి శ్రావణి 344/500 మార్కులు సాధించారు.గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించడం చాలా అభినందనీయమని ప్రిన్సిపల్ లెక్చరర్లు విద్యార్థులకు తెలిపారు

పెంట్లవెల్లి : బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నటువంటి కొల్లి యశ్వంత్ రెడ్డి, కొల్లి భాస్కర్ రెడ్డి జటప్రోలు విద్యార్థి అత్యధిక మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించాడు. 470కి గాను 468 మార్కులు సాధించి పేరు ప్రఖ్యాతలను సాధించాడు. మహబూబ్ నగర్ లోని ప్రతిభ కాలేజీలో ఎంపీసీ ఇంటర్మీడియట్ చదువుతున్నటువంటి యశ్వంత్ రెడ్డి స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించడం చాలా గర్వంగా ఉందని వాళ్ల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఇంటర్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థి

నవతెలంగాణ- అచ్చంపేట



పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని స్నేహిత ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర ర్యాంక్ సాధించింది. ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో 470 మార్కులకు 46 మార్కులు సాధించి నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రభు వర్ధన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించి నందుకు కళాశాల సిబ్బంది కుటుంబ సభ్యులు స్నేహిత ను అభినందించారు.

ఈత సరదా..విషాదం కాకూడదు : ఎస్పీ



నారాయణపేటటౌన్ : పిల్లలను జలాశయాల, చెరువులు, కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో పిల్లలు ,యువకులు ఎండ వేడిమి నుంచి సేదతీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాలు, స్విమ్మింగ్ పూల్‌ల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉందని, దీంతో ప్రమాదాలు జరిగి నీటిలో ము నిగి ప్రాణ నష్టం వాటిల్లుతుండడంతో నారాయణపేట జిల్లా ప్రజలు తమ పిల్లల పట్ల ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈత రాని వారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ,ఈత నేర్చుకునేవారు తల్లిదండ్రులు లేదా ట్రైనర్ల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాలు, చెరువులు, కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గ్రామ అధికారులతో కలిసి జలాశయాల వద్ద హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

వివాహ వేడుకల్లో.. కుంభం శివకుమార్‌రెడ్డి



మరికల్ : మండలంలోని ఎలిగేండ్ల గ్రామంలో రజకుల తిరుపతయ్య గోవిందమ్మ కుమారుడు చెన్నకేశవులు వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.అలాగే మరికల్ పట్టణంలో హరిజనవాడ పాత కురుగేరి శివాలయం కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన వెంబడి మాధవరెడ్డి, సూర్య మోహన్ రెడ్డి , ఎలిగేండ్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు సి చేన్ రాయుడు, వెంకట లక్ష్మారెడ్డి, అనిల్ కుమార్, ఎల్లయ్య గౌడ్, ఆనంద్ కుమార్, కురువ రామలింగప్ప, ప్రభాకర్ రెడ్డి, రజాక్, చిన్న బాలు, వి కేశవచారి, కమ్మరి శేఖర్, కంపెనీ కొండప్ప, మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్, యూత్ అధ్యక్షులు ఆంజనేయులు ,శ్రీకాంత్ రెడ్డి ట్రైసన్ రఘు, బొంత మొగులయ్య , జంగిడి ఆంజనేయులు, జి గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్తంభాలు పాతారు..తీగలు మరిచారు

- స్తంభాలు ఏర్పాటు చేసినా.. వైర్లు బిగించని వైనం
- పట్టించుకోని అధికారులు
- అంధకారంలో ఏడో వార్డు ప్రజలు

ఊట్కూర్ : విద్యుత్ స్తంభాలు పాతి సంవత్సరం అవుతున్న ఇప్పటివరకు స్తంభాలకు వైర్లు బిగించడం కానీ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం గానీ చేయకపోవడంతో అవి కర్రల మాదిరిగా దర్శనమిస్తున్నాయి. వీటిని చూసిన వారంతా ఇవి విద్యుత్ స్తంభాల లేదా కర్రలా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఎక్కడో కాదు.. మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని ఏడవ వార్డులు గత రెండు సంవత్సరాల క్రితం నాలుగు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు.వాటికి విద్యుత్ వైర్లను సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు అమర్చడంలేదు. అలాగే విధి దీపాలు ఏర్పాటు చేయడం మరిచారు. దీంతో రెండు సంవత్సరాల నుంచి దిష్టిబొమ్మలుగా మారాయి. ఏడవ వార్డు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో అంధకారంగా మారిది. అప్పట్లో ఉన్న ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించారు..అప్పటి నుంచి విద్యుత్ అధికా రులకు విద్యుత్ స్తంభాలను వైర్లు అమర్చి విధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో చేసేది ఏమీ లేక ఎవరికి చెప్పుకోని పరిస్థితి ఏర్పడిందని ఏడవ వార్డ్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయలు వెచ్చించి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసిన వాటికి వైర్లు ఏర్పాటు చేసి, వీధి దీపాలు అమర్చక పోవడంతో ప్రజా ధనం వృథాగా మారిందని ప్రజలు చర్చించుకోవడం కొసమెరుపు. విద్యుత్ మండల స్థాయి అధికారులు విద్యుత్ వైర్లు ఎందుకు అమర్చడం లేదని వార్డు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు.

లైన్‌మెన్ వివరణ..

ఈ విషయమై లైన్‌మెన్‌ను వివరణ కోరగా .. విద్యుత్ స్తంభాలను వైర్లు అమర్చాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. మరోసారి విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాం.

– శీను, లైన్‌మెన్



ఇంటర్ ఫలితాలలో..

శ్రీసాయి విద్యార్థుల ప్రభంజనం

నారాయణపేటటౌన్ : మార్చ్ 2024 లో నిర్వహించిన ఇంటర్ పరీక్ష ఫలితల లో నారాయణ పేట పట్టణం కు చెందిన శ్రీసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సం. లో1000 మార్కులకు గాను ఎంపీసీ విభాగం లో అజమాత్ తాంకిన్ 988, దీపిక 985, బైపీసీ విభాగం లో మెహరాజ్ టాబస్సుమ్ 988, షిఫ అంజూమ్ 971, సీఈసీ విభాగంలో ప్రగతి 950 తో బాటు ఉత్తమ ఉత్తీర్నత సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగం లో 470 మార్కులకు మహతి శ్రీ 465, మహమ్మద్ ఫర్హాన్ అహ్మద్ 461, బైపీసీ విభాగం లో 440 మార్కులకు సపురా అంజుమ్ 434, ఆఫ్షన్ తబస్సుమ్ 429, అయేషా మహీన్ 429, సదాఫ్ సనోబేర్ 429, సి ఈ సి విభాగం లో 500 మైథిలి 459, వి.లక్ష్మి 450, ఎం ఈ సీ విభాగం లో వేదశ్రీ దగే 466, సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో శ్రీ సాయి కళాశాలకు తిరుగు లేదని విద్యార్థులకు విద్యాబోధన చేయడంలో కళాశాల లెక్చరర్లు చేసిన కృషి ఫలితంగానే విద్యార్థులు అధిక మార్కులు సాధించారని కళాశాల అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

కస్తూర్బాలో ఉత్తమ ఫలితాలు

క్రిష్ణా : మండలంలోని హిందూపూర్ గ్రామ శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో కే మహేశ్వరి 927, ఎంపీసీలో వి లక్ష్మి 909 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో నికిత 425, బైపీసీలో డీ. విజయలక్ష్మి 378 మార్కులు సాధించినట్లు, ద్వితీయ సంవ త్సరం ఉత్తీర్ణత శాతం 81, ప్రథమ సంవత్సరం ఉత్తీర్ణశాతం 70, మొ త్తం కళాశాల ఉత్తీర్ణతశాతం 75 శాతం అని కళాశాల ప్రత్యేకాధికారి శాలిని తెలిపారు.

సత్తా చాటిన మరికల్ మణికంఠ విద్యార్థులు



మరికల్ : ఇంటర్మీడియట్ ఫలితాలలో మరికల్ మండల కేంద్రంలోని మణికంఠ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఎంపీసీ విభాగంలో ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎస్. సౌమ్యశ్రీ 470 మార్కులకు గాను 460 మా ర్కులు సాధించింది. ఎంపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఐశ్వర్య 939 మార్కులు సాధించింది. బైపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న వెంకటేష్ 916 మార్కులు సాధించాడు. ప్రథమ సంవత్సరం సిఈసి విభాగంలో అనూష 413మార్కులు సాధించారు. మరికల్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఒకేషనల్ విభాగంలో సౌమిత్ర 972 మార్కులు, పల్లవి, కృప ఇద్దరికీ 969 మార్కులు రావడం జరిగింది. ద్వితీయ సంవ త్సరం ఎంపీసీ, విభాగంలో ఏం శిరీష 899 మార్కులు, బైపీసీ విభాగంలో జీ.అఖిల 899 మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించ డంతోపాటు కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి, మండల స్థాయి ర్యాంకులను సాధించడంతో విద్యార్థులను పలువురు అభినందించారు. మణికంఠ కళాశాల కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ ఎస్.అనురాధ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తక్కి అధ్యాపకులు ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, స్వప్న, అనిత, రఘు, ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ
- ఘనంగా చిన్నపొర్ల వార్షికోత్సవ వేడుకలు



ఊట్కూర్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అని నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ అన్నారు. మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సత్యనారాయణ అధ్యక్షతనజరిగిన వార్షికోత్సవ సంబురానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడీ లేకుండా సంపూర్ణ స్వేచ్ఛతో విద్యాభ్యాసం చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధనలు జరుగుతున్నాయన్నారు. ఈ విద్యా సంవత్సరంలో తరగతి వారీగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, సంపూర్ణ ఉపస్థితి గల వారికి బహుమతులు అందించి అభినందించారు.

అలరించిన దేశభక్తి నృత్యాలు, నాటికలు..

వార్షికోత్సవంలో విద్యార్థులు స్వయంగా సాధన చేసి ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు , సామాజిక హాస్య నాటికలు , జానపద గేయాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఎంవో విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారి నాగార్జునరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భీమమ్మ తపస్ జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం నరసింహ, భాస్కర్, విజయ్ కుమార్, రేవతి,వాణిరాజశేఖర్,అంబదాస్, సోహేల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నారాయణపేటటౌన్ : గురువారం నుంచి ప్రారంభంకానున్న ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేటలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను డీఈఓ పరిశీలించారు. నారాయణ పేట లో మూడు ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్‌కు ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పా టు చేసినట్లు తెలిపారు. ఎస్సెస్సీ పరీక్షలకు 649 మంది విద్యార్థులు, ఇంటర్‌లో 179 విద్యార్థులు పరీక్షలకు హాజరుకా నున్నట్లు తెలిపారు.



ఇంటర్ ఫలితాల్లో మెరిసిన దళిత ఆణిముత్యం

నర్వ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ఫస్టియర్ సెకండియర్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో ఎందరో విద్యార్థులు ఉత్తమ మార్కులతో తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాలల అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఫలితాలలో ఎందరో పేదింటి ఆణిముత్యాలు సైతం ప్రతిభ కనబరిచి ఉత్తమ మార్కులు సాధించి తమ తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సత్తా చాటారు. నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని రాయికోడు గ్రామానికి చెందిన నారా వెంకటేష్ కుమారుడు నారా వెంకటస్వామి ఇంటర్మీడియట్ లో అత్యధికంగా 974 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. నారావెంకటేష్ వ్యవసాయ రైతు, ఆర్.ఎం.పీ ప్రాక్టీస్ చేస్తూ తమ కుమారుడు ఉన్నత చదువులు చదవాలని నిర్ణయించుకొని చదివించాడు. నారా వెంకటస్వామి ఇంటర్‌లో టాపర్‌గా నిలిచాడు. తల్లిదండ్రులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధిక మార్కులు సాధించిన నారా వెంకటస్వామిని దళిత జర్నలిస్ట్ ఫో రం నర్వ మండల అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్, కార్యవర్గ సభ్యుడు మ్యతరి గోపాల్, గ్రామస్తులు, నాయ కులు అభినందించారు.భవిషత్‌లో ఉన్నత చదువులుచదివి ఉన్నతస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.

నీట్ సాధించడమే లక్ష్యం: ఎన్. వెంకటస్వామి

తల్లితండ్రులు ఎన్నో కష్ట, నష్టాలు ఎదుర్కొని ఉన్నత చదువులను చదివించడం జరిగిందని, తల్లి తండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా భవిష్యత్‌లో నీట్ సాధించి డాక్టర్ అవ్వడమే తన అంతిమ లక్ష్యం అని నారా వెంకట స్వామి పేర్కొన్నాడు. చిన్నప్పటి నుంచి నా గోల్ నీట్‌పై ఉందని తెలిపారు.



నెట్బాల్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక





ధన్వాడ : స్థానిక కొండాపూర్ గిరిజన గురుకుల నెట్‌బాల్ అకాడమీకి చెందిన బద్రు ఒకేషనల్ రెండో సంవత్సరం , శ్రీకాంత్ ఎంపీసీ రెండో సంవత్సరం విద్యార్థులు ఎంపికయ్యారని కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ తెలిపారు. ఈ నెల 26 నుంచి 30 వరకు హర్యానా రాష్ట్రంలోని రివారిలో జరిగే 67వ జాతీయస్థాయి పాఠశాలల క్రీడా సమైక్య (ఎస్‌జీఎఫ్ఐ)19 సంవత్సరాల లోపు బాల బాలికల నెట్బాల్ పోటీలలో గిరిజన గురుకులం క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రా బాలుర జట్టుకు ప్రాతినిథ్యం వహించుటకు ఎంపికయ్యారని తెలిపారు. వీరు నవంబర్ 3 నుంంచి 5, 2023లో సిద్దిపేట్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరి ఎంపిక పట్ల గురుకులం స్పోర్ట్స్ ఓ ఎస్ డీ రాజేందర్ రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ రవికుమార్, నెట్ బాల్ అకాడమీ చైర్మన్ రాజారాం, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ రావు, నెట్ బాల్ అకాడమీ క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు.

లింగ వివక్ష, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదాం

- పీ.ఓ.డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు శారద



ఊట్కూర్ : మహిళ హక్కులు, సమానత్వ సాధన , లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడుదామని పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు శారద అన్నారు. బుధవారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో ప్రజా పంథా కార్యాలయంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు బిజ్వార్ గ్రామ మాజీ సర్పంచ్ జీ సావిత్రమ్మ అధ్యక్షతన జరిగిన సాధారణ సభ్యుల సమావేశానికి ముఖ్యవక్తలుగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ, పీ ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు శారద పాల్గొని మాట్లాడారు. సమాజంలో సభాగమైన మహిళలు సామాజిక , మత, కుల, లింగ వివక్షత, శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. సాంఘిక దురాచారాలు, మతం మనువాదం, సనాతనధర్మం, మహిళలను అణిచివేస్తుందని అన్నారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గురజాడ అప్పారావు రాజా రామ్మోహన్ రావు సంఘసంస్కర్తలు ఎందరో వాటిని రూపుమాపే కొత్త సమాజాన్ని వెలుగు చూడాలని భావించారన్నారు. మహిళలపై ఎన్నో సంఘటనలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయన్నారు గుజరాత్, మణిపూర్, మత ఉన్నావ్, సంఘటనలు అనేక దారుణాలు జరిగాయని ఆరోపించారు. బేటి బచావో.. బేటి పడావో, నిర్భర భారత్, వికసిత భారత్, అచ్చేదిన్ అనే నినాదాలు దేశంలో మోడీ పేదరికం నుంచి దూరం చేయలేకపో యాయని అన్నారు . శ్రామికుల ఆదాయం రోజురోజుకీ పడిపోయిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతూనే ఉన్నాయన్నారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజాస్వామిక కార్పోరేషన్ అనుకూల విధానంతో శ్రామిక మహిళలపై దోపిడీ కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ మార్పు కోసం మహిళలు చైతన్యవంతంగా హక్కుల సాధనకు ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. సలీం సిద్దు గోవర్దన్ రెడ్డి రాము మాట్లాడారు. అనం తరం గ్రామ ప్రగతిశీల మహిళా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు పి .ఎల్లమ్మ ,శివ లీల ,పద్మమ్మ గాయత్రి, వాకిటి లక్ష్మి కే నాగమణి , సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి సలీమ్, పీ వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దు , మండల నాయకులు జీ గోవర్ధన్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనం తనిఖీ



ఊట్కూర్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న వాహనాల తనిఖీ సందర్భంగా మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వాహనాన్ని షాద్‌నగర్ టోల్గేట్ దగ్గర పోలీసు అధికారులు తనిఖీ చేశారు. బుధవారం మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వివాహ వేడుకలకు హాజరై వాహనంలో హైదరాబాద్లో ముఖ్యమైన సమావేశానికి బయలుదేరుతుండగా తనిఖీ చేశారు.

మానవత్వాన్ని చాటుకున్న మక్తల్ ఎమ్మెల్యే



మక్తల్ : మండలంలోని ఉప్పర్ పల్లి స్టేజికి సమీపంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. సమయానికి మక్తల్ పట్టణ కేంద్రంలో పలు వివాహాలకు హాజరై మద్వార్‌లో కాంగ్రెస్ కార్యకర్త వివాహానికి వెళుతుండగా ఈ ప్రమాదాన్ని గమనించిన స్థానిక శాసన సభ్యులు వాకిటి శ్రీహరి తన సొంత వాహనంలో గాయపడ్డ వారిని మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంబంధిత డాక్టర్‌కు ఫోన్ చేసి వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

ఎంపీ స్థానాల్లో ఒక్క సీటు కేటాయించకపోవడం దారుణం : ఎమ్మార్పీఎస్



మక్తల్ : పార్లమెంట్ స్థానాల్లో మాదిగ కులస్తులకు ఒక్క సీటు కేటాయించకపోవడం దారుణం అని ఉమ్మడి జిల్లా కో ఆర్డి నెటర్ , జాతీయ నాయకులు జె.బాలరాజు మాదిగ అన్నారు. బుధవారం మక్తల్ పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ భవనంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు కర్రెప్ప అలియాస్ కళ్యాణ్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కో ఆర్డి నెటర్ ,జాతీయ నాయకులు జె.బాలరాజు మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మాదిగ కులస్థులకు హక్కులు కల్పిస్తే కాంగ్రె స్ పార్టీ తిరస్కరించి మోసం చేసినదని ఆరోపిం చారు. తెలంగాణలో ఎస్సీలకు ఉన్న 3 పార్లమెంట్ స్థానాలలో మాదిగకులస్థులకు ఒక్కటి కూడా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు స్థానాలలో మాలలకు రెండు బైండ్లకు ఒక్కటి కేటాయించి ఎస్సీలలో 85శాతం ఉన్న మాదిగలకు అన్యాయం చేసిందని వాపోయారు. బీజేపీ రెండు పార్లమెంట్ స్థానాలను మాదిగలకు కేటాయించిందని, ఎస్సీ వర్గీకరణకు ఏడుగురు న్యాయమూర్తుల కమిటీ వేసి వర్గీకరణ చేసేందుకు ప్రధాని మోడీ హామీ ఇచ్చారన్నారు. తెలంగాణలో మాదిగలు బీజేపీకి ఓటు వేస్తూ మహబూబ్‌నగర్ పార్లమెంట్ నుంచి డీకే అరుణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సమన్వయ కర్త ఎంఈఎఫ్ జాతీయ నాయకులు జే. బాలరాజు మాదిగ , ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు కర్రెప్ప అలియాస్ కళ్యాణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మహబూబ్‌నగర్ జిల్లా నాయకులు శ్రీరాములు మాదిగ, మక్తల్ మండల అధ్యక్షులు భీమేష్ మాదిగ, మక్తల్ మండల నాయకులు కర్రెం రాములు మాదిగ, రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ఉండాలి

– మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్ : ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కోరారు. బుధవారం మక్తల్ మండల పరిధిలోని భూత్పూరులో మాదాసి కురువ యాదవులు నిర్వహించిన ఎల్లమ్మ తల్లి బండారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ యాదవులు లక్ష్మీ పుత్రులని వారికి ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు శాలువా బండారుతో అయన్ని ఘనంగా సన్మానించారు. ఆయన వెంబడి భక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పీ. నరసింహ గౌడ్ , భూత్పూర్ మాజీ సర్పంచ్ ధ్రువ హనుమంతు, బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు ఆనంద్ , చంద్రపూర్ అశోక్ కుమార్ గౌడ్ , రాఘువేందర్ రెడ్డి , చిన్న నరసింహులు , అశోక , లింగప్ప , చిన్న లింగప్ప , పెద్ద కురువ ఆశప్ప పాల్గొన్నారు.



శాంతిభద్రతల పరిరక్షణకు కవాతు : ఎస్ఐ



మక్తల్ : పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా శాంతి యుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు భద్రత, భరోసా కల్పించడానికి పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. మక్తల్ మండ లంలోని సమస్యాత్మక గ్రామాలైన సోమేశ్వర బండ, మద్వార్ గ్రామాలలో ఎస్ఐ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు బుధవారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగు తుందని ప్రజలు నిర్భ యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఐటీబీపీ కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఉండవల్లి : విద్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అల్లంపూర్ చౌరస్తా విద్యుత్ సబ్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ అంతరాయం జరుగుతుందని విద్యుత్ సబ్ డివిజన్ అధికారి చిన్న మక్బులు బుధవారం ఒక ప్రకటన తెలిపారు. గురువారం ఉదయం 7గంటల నుంచి 9 గంటల వరకు అల్లంపూర్ సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఆదేశాల మేరకు.. విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఆయా మండలాల్లోనూ సబ్ స్టేషన్ లోనూ మెయింటెనెన్స్ పనులు కొనసాగుతున్నందున విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అల్లంపూర్ టౌన్. భీమవరం ఉండవెల్లి చౌరస్తా మారమునగాల. కోదండపురం ఇటికాల శాస నూలు. ఆర్ గార్లపాడు శాంతినగర్ టౌన్ మానవపాడు కల్వకుంట్ల పరిధిలో విద్యుత్ సమస్య ఉంటుందని తెలిపారు.జల్లాపురం పరిధిలో. పలు విద్యుత్ పనులు చేపట్టే లైన్ల వివరాలు.33 కేవీ ఉండవెల్లి అల్లంపూర్ టౌన్ శాంతినగర్ పీటర్లు 11 కే.వీ జల్లాపూర్ పూతలపాడు కొంకల శాంతినగర్ , క్యాతురు ఫీడర్ల పరిధిలో ఒరిగిన విద్యుత్ స్తంభాలను సరి చేయ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు రైతుల మోటార్లకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఈ విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

హ్యాండ్లూమ్ డిప్లమో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్రంలోని యువతకు 2024 - 25 సంవత్సరానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ వారు డిప్లమో కోర్సులో మూడు సంవత్సరాల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు చేనేత , జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణకు 9 సీట్లు కేటాయించడం జరిగిందని, ఇందులో ఎల్‌డబ్ల్యూఎస్ కేటగిరి వారికి రిజర్వ్ కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణకు 10వ తరగతి ఉత్తీర్ణులై , జులై,16 2024 నాటికి బీసీ జనరల్ కేటగిరి వారికి 15 - 23 సంవత్సరాల వయస్సు అలాగే ఎస్సీ , ఎస్టీ కేటగిరి వారు 15 - 25 సంవత్సరంలోపు వయసు గలవారు అర్హులని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూన్, 10 వ తేదీ లోపు ప్రిన్సిపాల్, ఎస్ సీ కే ఎం, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, వెంకటగిరి - 524132 చిరునామాకు పంపాలని తెలిపారు. వివరాలకు చేనేత , జౌళి శాఖ, కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఫిర్యాదు చేసిన వెంటనే ..
ఆన్లైన్ రిసిప్ట్ పొందాలి : ఎస్పీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రజలు ఎవరైనా తమ సమస్యల పై.. ఇతర అంశాల పై.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పుడు తప్పని సరిగా రిసెప్షన్ సిబ్బంది ఇచ్చే ఆన్లైన్ రిసిప్ట్ పొందాలని ఎస్పీ రితిరాజ్ ప్రజలకు సూచించారు. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో రిసెప్షన్ సిబ్బందిని కేటాయించి పనితీరును మెరుగుపరిచి, బాధితులకు వేగవంతంగా పోలీస్ సేవలు అందించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు రాగానే అక్కడే ఉండే రిసెప్షన్ సిబ్బంది సీసీటీఎన్ఎస్ అప్లికేషన్ లోనీ PMS (Petition Management System) లోకి వెళ్లి ఫిర్యాదు వివరాలు అప్డేట్ చేసి ఫిర్యాదు దారుడు రాత పూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదును అప్లోడ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం ఫిర్యాదు స్వీకరించినట్లు ఒక నెంబర్ కేటాయించిన రిసిప్ట్ ఫిర్యాదు దారులకు పోలీస్ సిబ్బంది అందజేయనున్నట్లు తెలిపారు. దీనిని ప్రతి ఫిర్యాదు దారుడు తప్పకుండా పొందాలని సూచించారు. ఏదైనా ఒక షాపు కు వెళ్లి మనం ఒక వస్తువును కొన్నప్పుడు ఎలా అయితే రిసిప్ట్ పొందుతమో అదే విధంగా పోలీస్ స్టేషన్ లో ఏదైనా సమస్యపై ఫిర్యాదు చేసినప్పుడు తప్పనిసరిగా పోలీస్ వారి నుంచి రిసిప్ట్ పొందాలని ఎస్పీ సూచించారు. ఈ విధంగా రిసిప్ట్ పొందడం ద్వారా ఎన్ని రోజులకు అయిన పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఇచ్చిన ఫిర్యాదు పై పోలీస్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో అడుగవచ్చునని, అలాగే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు గా ఎవిడెన్స్ కు ఉపయోగపడుతుందని తెలిపారు. తమకు జరిగిన న్యాయం పై సంతృప్తి చెందక పోతే పై స్థాయి అధికారులను కలిసినప్పుడు గతంలో ఫిర్యాదు చేసిన ఆధారాలు చూపడం వల్లపై స్థాయి అధికారులు అట్టి ఫిర్యాదుపై కింది స్థాయి పోలీస్ అధికారులు ఏ చర్యలు తీసుకున్నారో అడిగేందుకు విలుగా ఉంటుందన్నారు. ఎవరైనా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పుడు తప్పనిసరిగా ఫిర్యాదు దారులు రిసిప్ట్ పొందాలని ఎస్పీ సూచించారు.

పోలీస్ తనిఖీల్లో రూ. 6.77 లక్షలు సీజ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో ఈ రోజు రూ.6,76,920లను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పుల్లూరు చెక్ పోస్టు దగ్గర నిర్వహించిన వాహనాల తనిఖిలలో ఐదుగురు వ్యక్తుల నుండి రూ.3,97,420, ఐజ మండలం వెంకటాపురం స్టేజీ లో నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి నుండి రూ.95,000లను , మానో పాడు మండల%శీ% లో నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి నుండి రూ.70,000లను మరియు %ఖు% దొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నీ నందిన్నె చెక్ పోస్టు దగ్గర నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి వద్ద నుండి రూ.1,14,500లను మొత్తం రూ.6,76,920లను ఏలాంటి రశీదు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు ,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

కార్పొరేట్ దీటుగా గురుకుల కళాశాలలు

ఉండవల్లి : మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ మొదట, ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత శాతం కార్పొరేటర్ స్థాయి ధీటుగా నిలిచింది. పుల్లూరులోని జ్యోతిరావు పూలే బాలికల కాలేజీలో ఎంపీసీ ఫస్టియర్ లో టాపర్లుగా పూజిత 461 మార్కులు నాగమణి 467 మార్కులు, కావేరి 460 మార్కులు సాధించారు. బైపీసీ ఫస్ట్ ఇయర్ లో గాయత్రి 432 మార్కులు, నిషా 431 , ఎస్ మౌనిక 430 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో కీర్తి 983 మార్కులు అఖిల 966 మార్కులు, ప్రీతి 960 మార్కులు టాపర్లుగా నిలిచారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో హిందూ 967 మార్కులు , బి నాగలక్ష్మి 953 మార్కులు, దీవెన 950 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. కాలేజీలో మొత్తం ఫస్ట్ ఇయర్లో 97శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ద్వితీయ సంవత్సరంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. మానవపాడు జూనియర్ కాలేజీలో ఉత్తీర్ణత శాతం పడిపోయింది. ఫస్ట్ ఇయర్లో 21శాతం సెకండ్ ఇయర్లో 22శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

ప్రైవేటు కళాశాలల విద్యార్థుల ప్రభంజనం..

ప్రైవేట్ కాలేజీల్లో ఫస్ట్ ఇయర్ , సెకండ్ ఇయర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు తెచ్చుకొని కళాశాలలు ప్రభంజనం సృష్టించాయి. బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అల్లంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి జూనియర్ కాలేజీలో అత్యధిక ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల మేనేజ్మెంట్ తెలిపారు. వైష్ణవి కళాశాల కూడా ఉత్తీర్ణత శాతం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ గౌడ్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు. విశ్వశాంతి కాలేజీలో ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో మునగాల మానస 458 మార్కులు ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో షేక్ సానా 454 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో మునగాల జోత్స్న 983 మార్కులు ,ఎంపీసీ సెకండ్ ఇయర్ లో హెడ్గే 961 మార్కులు సాధించినట్లు. సెకండ్ ఇయర్ బైపీసీలో సందీప్ కుమార్ బోయ 981 మార్కులు సాధించారు.

వైన్‌షాప్‌ల తనిఖీ, జరిమానా

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి డీ. సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి వనపర్తి పట్టణంలోని వైన్‌షాప్‌లకు అనుబంధంగా ఉన్న షాపులపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు వాటర్ బాటిల్స్‌ను అధిక ధరలకు విక్రయించినట్లు గుర్తించి కేసులు నమోదు చేశారు. జగదాంబ వైన్స్ ,యు ఆర్ లిక్కర్ మార్ట్ , మిత్ర వైన్స్ ,బీవీ కే వైన్స్ , బాలాజీ వైన్ షాప్ పక్కన గల షాపులపై జరిమానా విధించినట్లు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన గట్టు విద్యార్థులు

గట్టు : ఇంటర్మీడియట్ ఫలితాలలో గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొదటి సంవత్సరంలో 186 మంది విద్యార్థులకు గాను 111 మంది విద్యార్థులు 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం నందు 155 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 129 మంది విద్యార్థులు 83శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ నందు వి రాకేష్ 442/470, పూర్ణిమ 438 / 470, ఎన్.బి గణేష్ 438 / 470 బైపీసీ గ్రూపు లో కే సింధు 427/440, ఆర్ అఖిల్ 421/440 సీఈసీ నందు ఎం విరేష్ 288/500 హెచ్ఈసి గ్రూపు నందు కె రాము 457/500 కే శివకృష్ణ 389/500 ఒకేషనల్ విభాగం నందు మొదటి సంవత్సరంలో ఎం ఎల్ టి లో టీ వీరేష్ 483/500, ప్రేమ రాజ్ 476/500 ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూప్ నందు ఏ జ్యోతి 478/500 కే ఇందిరమ్మ 472/500 మార్కులు సాధించి సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో పీ. విశ్వతేజ 954 /1000, ఈ శ్వేత 948 / 1000 బైపీసీ లో కె సంధ్య 924 / 1000 , కె ఉరుకుందమ్మ 868/1000 హెచ్ఈసీలో ఈ శ్రీకాంత్ 923 / 1000, కె హరికృష్ణ 915 / 1000 సీఈసీలో బి విక్రమ్ 723 / 1000, కే వీరేష్ 563 / 1000 ఒకేషనల్ విభాగంలో ఎం ఎల్ టి కే మహేష్ 952/1000, ముని చంద్ర 940/1000 ఎంపీహెచ్‌డబ్ల్యూలో రజిత 980/1000, సుష్మిత 961 /1000 మార్కులు సాధించారు. విద్యార్థులందరినీ కళాశాల ప్రిన్సిపాల్ పి శశిధర్ రెడ్డి , అధ్యాపక బృందం అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

కేజీబీవీ కళాశాల విద్యార్థుల ప్రతిభ..

గట్టు మండల కేంద్రంలోని కేజీబీవీ జూనియర్ కళాశాలలో మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో 24 మంది విద్యార్థులకు గాను 24మంది వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 31మందికి31 వందశాతం ఉత్తీర్ణత సాధించారు. బైపీసీ ప్రథమ సంవత్సరంలో 44మందికి 42మంది పాసై 95శాతంకు పైగా ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 38కి 38 మంది వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు పొందిన పీ. రాధిక 961/1000, తనూజ 945/1000, బైపీసీ లో హర్ష 891/1000, మల్లీశ్వరి 874/1000 లను,ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో భవాని






442/470,ఇందు426/470,బైపీసీలో బుజ్జి429/440, శిరీష 425/440 లను కళాశాల ప్రిన్సిపాల్ గుంటి గోపీలత అభినందించారు.ఇంతటి ఘన విజయానికి సహకరించి, కళాశాల అభివృద్ధిలో భాగస్వాములైన లెక్చరర్లకు, విద్యార్థుల తల్లిదండ్రులు, పెద్దలందరికి ధన్యవాదాలు తెలిపారు.

మట్టికుండల నీరు.. ఆరోగ్యానికి మేలు

గట్టు : ఎండాకాలం వచ్చిందంటే చాలు చాలా మంది ఫ్రిడ్జీల నీరు తాగడానికి ఆసక్తి కనబర్చడం ఆనవాయితీ. అయితే ఎండాకాలంలో ఫ్రిడ్జ్ నీటి కంటే మట్టి కుండలో నీరు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు పేర్కొంటున్నారు. ఒక ప్పుడు పల్లెల్లో ఎక్కడ చూసినా ఇంటి ఇంటికి ఓ కుండా ఉండేదని, ప్రస్తుతం ఇంటికో ఫ్రిడ్జ్ ఉంటుంది. అయితే ఫ్రిడ్జ్ కొనుగోలు చేసే స్తోమత లేని ఇప్పటికీ మట్టి ఉండలోని నీరు తాగుతున్నారు. మరికొందరు ఫ్రిడ్జ్ కుండలో నీరు ఆరోగ్యానికి మంచిదని మట్టి కుండలో నీటిని తాగుతుంటారు. మట్టి కుండలో నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం అని పలువురు పేర్కొంటున్నారు. కుండలో నీరు సహజంగానే చల్లగా ఉండడమే కాకుండా రుచిగా ఉంటాయని, ఎండాకాలంలో గ్యాస్ అసిడిటీ లాంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. కుండలోని నీటిని తాగడం వల్ల వాటి నుంచి విముక్తి పొందే అవకాశాలు లేకపోలేదు.



అలాగే శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇకఎండాకాలంలో చాలామంది డిహైడ్రేషన్ బారిన పడుతుంటారు. మట్టి కుండలో నీరు ఆ ప్రమాదాలని తగ్గిస్తుంది. అంతేకాకుండా ఎండ తాపానికి చర్మం జుట్టుగా మొటిమలు వంటి సమస్యలు వస్తాయి. మట్టి కుండలో నీరు తాగడంతో వాటి నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. అదేవిధంగా మట్టికుండలో నీటిని తాగడంతో జీర్ణ క్రియ బాగుంటుందని, ఈ మట్టి కుండ నీరు మంచి ఔష ధంగా పనిచేస్తుంది. ఫ్రిడ్జ్‌ల నీరు తాగుతూ అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నట్లు పెద్దల మాట.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచులు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జెడ్పీ చైర్ పర్సన్ సరిత

ధరూర్ : గద్వాల నియోజకవర్గ పరిధిలోని రిటైర్డ్ తహసీల్దారు మున్నెప్ప,కేటిదొడ్డి మండల పరిధిలోని ఇర్కిచేడు తండా మాజీ సర్పంచ్ సూర్య నాయక్, ఉమిత్యాల మాజీ సర్పంచ్ సక్కునాయక్, గట్టు మండలం వాయిలకుంట మాజీ సర్పంచ్ కృష్ణవేణి భర్త నరేందర్ నాయక్‌లు బీఆర్ఎస్‌ని వీడి జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత, మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ .కేశవ్‌లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తమవంతు కృషి చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎస్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ తాన్యనాయక్, కౌన్సిలర్ టీ.శ్రీని వాసులు, నాగేంద్ర యాదవ్, మాల మహానాడు శ్రీనివాసులు, కొట్టేష్, జమ్మిచేడు ఆనంద్,



ఆనంద్ గౌడ్,ధరూర్ కుర్వ శ్రీనివాసులు, రాము యాదవ్, స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో.. జెడ్పీ చైర్ పర్సన్

గద్వాల నియోజకవర్గం సంగాల గ్రామంలో, ధరూర్ మండల కేంద్రంలో, జాంపల్లి, మన్నాపురం, కేటీదొడ్డి పాతపాల్లెం, యర్సన్ దొడ్డి, చింతలకుంట, పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆనంద్ గౌడ్, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, నాగేంద్ర యాదవ్, జమ్మిచేడు ఆనంద్, యర్సన్ దొడ్డి గోవింద్, చింతలకుంట జనార్ధన్, జంబయ్య,సొల్కే సవారన్న, కంట్రోల్, రాము యాదవ్, ధరూర్ రవి, శివరాజు, నర్సింహులు, వెంకట్రాములు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన నర్వ పీఏసీఎస్ మాజీ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి

నర్వ : మక్తల్ ఎమ్మెల్యే ముదిరాజు ముద్దు బిడ్డ వాకిటి శ్రీహరి ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్, నర్వ పీఏసీఎస్ మాజీ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందునుంచి ఎమ్మెల్యేకు నమ్మినబంటుగా ఉన్న బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి హఠాత్తుగా పార్టీ మారడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. మండల స్థాయిలో రాజకీయాలను ప్రభావితంచేసే నాయకులు అయినప్పటికీ ఎమ్మెల్యే తో ఆయన కున్న అనుబంధాన్ని హైలెట్ చేస్తూ 'కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ' అంటూ ప్రచారం మొదలుపెట్టారు.



నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం

మక్తల్: గురువారం ఉదయం 10 గంటలకు మక్తల్ పట్టణంలోని రాయచూరు రోడ్డు "వట్టం రవి కన్వెన్షన్ హాల్" లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన మక్తల్ మండల బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి , మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్, సి లక్ష్మారెడ్డి , నారాయణపేట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రాజేందర్ రెడ్డి, దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, కొడంగల్ మాజీ శాసనసభ్యులు నరేందర్ రెడ్డి , షాద్ నగర్ మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మక్తల్ పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, బీ.ఆర్.ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

వివాహ,శుభకార్యాల్లో.. ఎమ్మెల్యే



ధరూర్ : గద్వాల నియోజకవర్గంలోని కే.టీ దొడ్డి మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో గద్వాల టౌన్‌లో కె.ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఎంపీపీ విజయ్ అన్న కుమారుడి వివాహ వేడుకల్లో.. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.మాచర్ల గ్రామాంలో నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్ వైస్ ఎంపీపీ సుదర్శన్,మాజీ ఆలయం కమిటీ చైర్మన్ సతీష్, కె.టి దొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బ జారి, రాము, అజయ్ , రామాంజనేయులు, గోపాల్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ , ఆంజనే యులు, అమరేష్ ,ఖాజా, రంగారెడ్డి, వీరేష్, తిమ్మప్ప, భగవ ంతుడు, పూ డూరు చిన్నయ్య,నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. నాయకులు



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గంలో జరిగిన వివాహ వేడుకల్లో గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, రమ్య ఇండస్ట్రీస్ అధినేత సీడ్స్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంబడి ధరూర్ మండల కాంగ్రెస్ నాయకులు ర్యాలంపాడు నరేందర్ రెడ్డి, గుడ్డందొడ్డి నర్సిములు, పరుశురాముడు, పల్లెన్న మల్లన్న , జోగులాంబ గద్వాల్ జిల్లా , మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలకు అన్నీ ఏర్పాటు పూర్తిచేయాలి

- కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్

వనపర్తి రూరల్ : లోక్‌సభ ఎన్నికలకు అన్నీ ఏర్పాటు పూర్తిచేయాలని కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ సూచించారు.

బుధవారం ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ప్రధాన అధికారి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా ఎన్నికల అధికారులకు అవగాహన కల్పించారు . లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ప్రతి ఇంటికి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ఆదేశించారు హోం ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్ సహా పోలింగ్ ఏర్పాట్లు పకడ్బం దీగా నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ప్రతి ఇంటికి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ అందజేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత రిపోర్టును సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.షెడ్యూల్డ్ ప్రకారం ఓటర్ స్లిప్స్ పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్నందుకు సరిపడా సిబ్బంది ఉన్నారని నిర్ధారించుకొని ప్రతి ఒక్కరికీ శిక్షణ పూర్తి చేసి సిద్ధం చేయాలని సూచించారు. హోం ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పకడ్బ ందీగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు వీల్ చైర్స్, వాలంటీర్స్ సహా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్ , ఆర్డీవో పద్మావతి, నోడల్ అధికారులు, తహసీల్దార్‌లు ,ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

